# గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ పరీక్షా శిబిరం




16లో.. మంత్రి సీతక్క




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 25, నవంబర్ 2024 — 16 పేజీలు


# మన్యంలో మైనింగ్ మాఫియా..



ములుగు జిల్లా క్రైమ్, ప్రభాతవార్త,

ములుగు జిల్లా,వెంకటాపురం(నూగూరు) మండలంలో యథేచ్చగా కొండలు తవ్వేసిన గ్రావెల్ మాఫియా ముఠాల ఆగడాలు నేటి ప్రజా ప్రభుత్వంలో కూడా రెచ్చిపోతున్నాయి. వెంకటాపురం మండలంలో ఇంకా ఈ దందా యదేచ్చగా సాగుతూనే ఉంది. సెలవు దినాల్లో అడ్డగోలు అక్రమ మైనింగ్ వ్యవహారంపై అధికారులు మొద్దు నిద్రపోతున్నారు. అక్రమ గ్రావెల్ మైనింగ్ వ్యవహారంలో ఏజెన్సీలో కోట్ల రూపాయల సహజ వనరుల సంపద కొల్లగొట్టిన గత ప్రభుత్వ పాలకులను గద్ద దింపిన గడ్డపైన ఇంకా గ్రావెల్ మాఫీయా ముఠా ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగుతోంది. అక్రమ గ్రావెల్ తవ్వకాలపై సంబంధిత శాఖ అధికారులు లైట్ తీసుకోవడమే కారణమని ప్రజలు అంటున్నారు. ప్రభుత్వాలు మారిన ఇక్కడ అధికారుల తీరు మారకపోవడంతో, వారు అక్రమ గ్రావెల్ తవ్వకాలపై సీరియస్‌గా వ్యవహరించకపోవడంతో అక్రమార్కులు బరితెగిస్తున్నారని మైనింగ్ శాఖ అధికారుల తీరు పైన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంకటాపురం మండలంలో ఇటీవల గ్రావెల్, మట్టి దందాలు మరింత జోరందుకున్నాయి. ఆదివారలే అదునుగా చేసుకొని ఓ మైనింగ్ గుత్తేదారు గ్రామసభ అనుమతులు లేకుండా విలువైన గ్రావెల్ తరలిస్తున్నారు. అడ్డగోలుగా గ్రావెల్ అక్రమ రవాణా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.

అధికారులకు ఆపే దమ్ముందా...?

ఏజెన్సీ ప్రాంతంలో గ్రావెల్ తవ్వకానికి పెసా గ్రామ సభలు అవసరం లేదా...?

ప్రభుత్వం మారినా అక్రమ మైనింగ్ దందాపై చర్యలు ఏవి...?

పెసా చట్టం పాతర... అక్రమ మైనింగ్ మాఫియా జాతర...

మైనింగ్ అధికారులు అండతోనే కదంతొక్కుతున్న మైనింగ్ మాఫియా.. అని ప్రజల ఆరోపణలు...?

8లో..

బిన్నీ రైస్ మిల్లుల్లో ధాన్యం దోపిడి

# రైతుల బెంబేలు



2లో..

క్వింటాలుకు 6 కిలోల నుండి 10 కిలోలు కటింగ్

ప్రభుత్వం ఇచ్చిన హామీలు పట్టించుకోని మిల్లర్లు

మేము నష్టపోతే డిఎం, ఇస్తాడా ? కలెక్టర్ ఇస్తాడా ? అని రైతులతో అంటున్న రైస్ మిల్లు యాజమాన్యం

ములుగు, ప్రభాతవార్త : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సాపూర్ లక్ష్మీ బిన్నీ రైస్ మిల్లు, చాతరాజు పల్లె గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఆర్.కె రైస్ మిల్లు లో రైతుల నిలువు దోపిడి ప్రారంభమైంది. నల్లగుంటలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి ఆర్‌కె రైస్ మిల్లుకు కేటాయించిన ధాన్యం రైస్ మిల్లుకు 728 బస్తాల ధాన్యం పంపడంతో....

కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తవుతున్న వేళ..

# రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం



తెలంగాణ వైభవం వెల్లివిరిసేలా పజా పాలన విజయోత్సవాలు

ప్రజాపాలన ఏర్పడి సంవత్సరం లోపే 50 వేల ఉద్యోగాల నియామకం

16 లో..

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త:

తెలంగాణ ఆవిర్భావం తర్వాత గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తొలిసారిగా అధికారంలోకి వచ్చింది. 2014 నుంచి 10 ఏళ్ల బీఆర్ఎస్ అధికారంలో ఉండగా.. తెలంగాణ ఇచ్చిన పార్టీగా తొలిసారిగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం పార్టీ అధికారాన్ని చేజిక్కిచ్చుకుంది. డిసెంబర్ 7, 2023న రేవంత్ రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. మరో 15 రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతుంది. ఈ నేపథ్యంలో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది.

# బిన్నీ రైస్ మిల్లుల్లో ధాన్యం దోపిడి రైతుల బెంబేలు



**మొదటిపేజీ తరువాయి**

రైతులు కూడా మిల్లు వద్దకు వెళ్లగా ధాన్యం దించుకోవడంలో మిల్లు యాజమాన్యం కోతలు విధించక తప్పదని చెప్పడంతో రైతులు నిస్సహాయులవుతున్నారు. క్వింటాలు 10 కిలోల చొప్పున కటింగ్ చేయక తప్పదని అనడంతో ఇదేమి న్యాయం మా ధాన్యం నిబంధనల మేరకే కొనుగోలు కేంద్రానికి ఇచ్చాం కదా మళ్లీ కటింగ్ చేయడం ఏంటని మంత్రి సీతక్క, కలెక్టర్, డిఎంల సమక్షంలో ధాన్యం విషయమై వారి దృష్టికి తీసుకెళ్లగా ఒక్క కిలో కూడా కోత విధించడానికి వీలు లేదని వారు తెలిపారని, మరీ ఇప్పుడేమో ధాన్యం కటింగ్ చేస్తామంటున్నారని మిల్లర్‌ను నిలదీశారు. రైతులంతా కలిసి సివిల్ సప్లై డిఎంకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయగా ఆయన వెంటనే స్పందించి మిల్లర్‌ను ఫోన్‌లో ఆదేశించిన పట్టించుకోవడం లేదని రైతులు తెలిపారు. చివరగా మిల్లర్ 8 కిలోలు కటింగ్ చేస్తామని అంటే ఒక కిలో రెండు కిలోలు కటింగ్ చేస్తే ఒక పద్ధతిగా ఉంటుందని, రైతులు మిల్లరుకు తెలుపగా, అలా కుదరదని మీకు ఇష్టం లేకపోతే ధాన్యం తిరగి తీసుకెళ్లండని వారికి తెలుపగా ఆందోళన చెందిన రైతులు మిల్లర్‌ను నిలదీయడంతో చివరగా క్వింటాలుకు 6 కిలోలు కటింగ్ చేసినట్లు బాధిత రైతులు తెలిపారు. లారీలో మొత్తం 728 బస్తాల వడ్లు దించుకొని క్వింటాలు కు 6 కిలోల చొప్పున కటింగ్ చేసి ట్రక్ షీట్ పై రాసి పంపించినట్లు రైతులు ఆవేదనతో ప్రభాతవార్తతో పేర్కొన్నారు. ఆరుగాలం శ్రమించి వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి పండించిన ధాన్యం మిల్లర్ల వద్దకెళ్లగానే కటింగ్‌ల పేరుతో తమను దోపిడి చేస్తున్నామని రైతులు తెలిపారు. అలాగే నర్సాపూర్ లక్ష్మీ బిన్నీ రైస్ మిల్లుకు వెళ్లిన ధాన్యంను కూడా కోతలు విధిస్తుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. లక్ష్మీ బిన్నీ రైస్ మిల్లు వ్యవహారంపై అధికారులు సైతం ఆగ్రహంగా ఉన్నారని తెలిసింది. ఓ అధికారి మిల్లులో కోతల విషయంపై మిల్లు యజామానిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు విశ్వనీయ సమాచారం. ఆర్‌కె రైస్ మిల్లు యాజమాన్యానికి ధాన్యం తీసుకెళ్లాలంటే భయం వేస్తుందని రైతులు అంటున్నారు. ధాన్యం కటింగ్ విషయంలో రైతులంతా డిఎం సివిల్ సప్లై అధికారికి ఫిర్యాదు చేసిన తమ ధాన్యాన్ని క్వింటాలుకు 6 కిలోల చొప్పున కోతలు విధించారని, దీనితో తాము వేలాది రూపాయల నష్టం చవిచూడాల్సి వచ్చిందని రైతులు ప్రభాతవార్తకు వివరించారు. మంత్రి సీతక్క చొరవ తీసుకొని వరిధాన్యం కోతులు జరుగకుండా చర్యలు తీసుకునేలా జిల్లా సివిల్ సప్లై అధికారులను ఆదేశించాలని రైతులు కోరుతున్నారు.

**క్వింటాలుకు 6 కిలోలు కటింగ్ చేశారు.**

**బాధిత రైతు రణధీర్ రెడ్డి**



క్వింటాలు ధాన్యం కు 6 కిలోలు చొప్పున కటింగ్ చేస్తున్నారని, దీనితో తాము ఎంతగానో నష్టపోతున్నామని నల్లగుంట గ్రామానికి చెందిన రైతు రణధీర్ రెడ్డి తెలిపారు. తాను 112 బస్తాలు పంపించానని, వరి ధాన్యంను మిషన్ ద్వారా తూర్పారా పట్టామని, తనతో పాటు మిగతా రైతులు కూడా మొత్తం 728 బస్తాల వడ్లు 1638 రకం వరి ధాన్యం ఎఫ్ఏక్యూ నిబంధనల ప్రకారం ధాన్యం క్లీన్ చేసి పంపించామని అయినప్పటికీ క్వింటాలుకు 6 కిలోలు కోతలు విధిస్తే ఒక లారీకి సుమారు 20 క్వింటాల నుండి 30 బస్తాల ధాన్యం కోతలు విధించడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని, ఇలాగైతే ఎలాగని వారు ప్రశ్నించారు. మిల్లర్ల వ్యవహారంతో రైతులంతా నష్టపోతున్నామని, మిల్లర్ల బారినుండి రైతులను కాపాడాలని బాధితులు కోరుతున్నారు.

**ధాన్యం కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి**

**బిజెపి జిల్లా నాయకులు భూక్య జవహర్ లాల్**

రైతులకు మద్ధతు ధర, సన్నధాన్యానికి బోనస్ అందించడం కోసం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొందరు, రైస్ మిల్లర్లతో కుమ్మక్కై స్వలాభం కోసం పంపించిన ధాన్యంలో కటింగ్స్ చేపట్టి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ ఆరోపించారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులతో ఆయన మాట్లాడుతూ మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మీ రైస్ మిల్లు, చాతరాజు పల్లె గ్రామాలకు చెందిన మిల్లర్లు రైతుల ధాన్యం కోతలు విధించి రైతులు నట్టేట ముంచుతున్నారని ఆయన పేర్కొన్నారు. రైతులు పండించిన ధాన్యాం మిల్లర్ల కోతలు ఉండవని ప్రభుత్వం పేర్కొనడం మంచి పరిణామమే అయినప్పటికీ క్షేత్ర స్థాయిలో అలా జరుగడం లేదని ఆయన తెలిపారు. జిల్లా స్థాయి అధికారులు మిల్లర్ల ఆగడాలను అరికట్టాలని లేకుంటే బిజెపి తరపున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని భూక్య జవహర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన వెంట నాయకులు నూనావత్ సక్రు నాయక్, బల్ల సమ్మయ్య, సుదర్శన్, లక్ష్మన్, శ్రీధర్, శరత్, కృపాన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

**రైతులను మిల్లర్లు ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవు**

**ములుగు సివిల్ సప్లై డిఎం రాంపతి**

రైతులను మిల్లర్లు, ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తీసుకుంటామని ములుగు సివిల్ సప్లై డిఎం రాంపతి అన్నారు. చాతరాజు పల్లె రైస్ మిల్లు, నర్సాపూర్ లక్ష్మీ బిన్ని రైస్ మిల్లులో ధాన్యం కోతలు చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే విషయాన్ని ఆయన దృష్టికి తీసుకుపోగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కూడా ఎఫ్ఏక్యూ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. నిబంధనల మేరకు లేని ధాన్యంను కొనుగోలు కేంద్రాల తీసుకోవద్దని, రైతులు కూడా ధాన్యం ఆరబెట్టాలని, మిషనరీ సహాయంతో తూర్పార పట్టాలని ఆయన తెలిపారు.

# రాజ్యాంగ పరిరక్షణకు ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో బీజాలు

**ఎస్ఎఫ్ ఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆత్మీయ సమ్మేళనంలో వక్తలు ప్రొఫెసర్ నాగేశ్వర్, వి. కృష్ణయ్య**



**ఖమ్మం నవంబర్ 24 ప్రభాత వార్త**

రాజ్యాంగ పరిరక్షణ ఎస్ఎఫ్ఐ బాధ్యతని, గాంధీజీ చెప్పినట్లు రాజ్యం.. మతం ఒక్కటి కాదని ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి, ప్రముఖ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్ అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం బీజాలు వేయాలన్నారు. భారత రాజ్యాంగం మతానికి కాదు... మతోన్మాదానికే వ్యతిరేకమని తెలిపారు. సమాజం పట్ల స్పందించే గుణాన్ని ఎస్ఎఫ్ కల్పిస్తోందని తెలిపారు. ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్ ఏచూరి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఎఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎస్ఎఫ్ విజయవాడ మహాసభ ఓ నినాదం ఇచ్చింది... ఎస్ఎఫ్ఐ స్టూడెంట్ ఈజ్ ఏ కంప్లీట్ స్టూడెంట్‌ఖి అని నమ్మితే మనం ఎక్కడున్నా ఎస్ఎఫ్ఐ విలువలతో నడుచుకునే అవకాశం లభిస్తుందన్నారు. సమాజం పట్ల స్పందించటమనేది మనకు ఎస్ఎఫ్తా నేర్పిందన్నారు. మరో రెండు రోజుల్లో భారత రాజ్యాంగ స్వర్ణోత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఈ ఆత్మీయ సమ్మేళనం ఓ చారిత్రకతను సంతరించుకుందన్నారు. ఖమ్మం జిల్లా ఎస్ఎఫ్ఎ పూర్వ విద్యార్థుల సమ్మేళనం తెలుగునాట రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమానికి బీజాలు వేయాలన్నారు. రాజ్యాంగ విలువలపైన ఎందుకు ఉద్యమం జరగకూడదు అని ప్రశ్నించారు. మతాన్ని విద్వేషంగా వాడుతున్న వారితో ఏ రకంగా ఎస్ఎఫ్ ఉద్యమంలో పోరాడామో... ఇప్పుడు కూడా ఆ మత విద్వేషాలకు వ్యతిరేకంగా ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఒక అంకురార్పణ కావాలన్నారు. మత విద్వేషాలను వ్యతిరేకించే శక్తి రాజ్యాంగానికి ఉందన్నారు. భారతరాజ్యాంగం మతానికి వ్యతిరేకం కాదన్నారు. జస్టిస్ చిన్నపరెడ్డి ఒక తీర్పులో లౌకిక రాజ్యాంగం మతాతీత సమాజాన్ని కాదు... మతాతీత రాజ్యాన్ని కోరుతుందన్నారు. రాజ్యానికి మాత్రం మతం ఉండకూడదన్నారు. గాంధీ మహాత్ముడు ప్రపంచ నాగరికతలో ఎక్కడ కూడా మతం... దేశం ఒక్కటి కాదన్నారని తెలిపారు. రాజ్యాంగ పరమైన ఆలోచనలను కల్పించడానికి ఈ సమ్మేళనం దోహదపడితే ఇదీ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్ఎఫ్ఎఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనం తెలుగునాట రాజ్యాంగ పరిరక్షణకు బీజాలు వేయాలనేది తన కోరికగా చెప్పారు.

**భారతదేశం కార్పొరేట్ల రాజ్యం:వి. కృష్ణయ్య**

అధికారంలోకి వచ్చాక భారతదేశం కార్పొరేట్ల రాజ్యంగా మారిందని ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ కార్యదర్శి వి.కృష్ణయ్య అన్నారు. ఎస్ఎఫ్ అంటే ఆకాశం ఎంత ఎత్తు ఉందో అంత ఎత్తున ఆలోచించమనే భావోద్వేగం, అధ్యయనం పోరాటం నినాదం...మా దేహం ముక్కలైనా ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమని చెప్పిన సిద్ధాంతం అన్నారు.

**1500 మంది హాజరు.**

ఎస్ఎఫ్ఎ ఉమ్మడి ఖమ్మం జిల్లా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి 1500 మంది వరకు హాజరయ్యారు. ఎస్ఎఫ్ఎ పూర్వ విద్యార్థులు, ఇప్పుడు ప్రజాప్రతినిధులుగా ఉన్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమలరాజ్, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు, తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, నంది అవార్డు గ్రహీత దేవేంద్ర తదితరులు ప్రసంగించారు. ఎస్ఎస్ఐ పూర్వ విద్యార్థులు ఆలపించిన గేయాలు, చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా భారతీయతకు భాష్యం, నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ ప్రచురించిన సీతారాంఏచూరి, జనవిజ్ఞాన వేదిక జీవ పరిణామం తదితర పుస్తకాలను అతిథులు ఆవిష్కరించారు. దీనికి ముందు ఎస్ఎఫ్ఐ జాతీయ మాజీ కార్యదర్శి సీతారాం ఏచూరి, ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శి మాటూరి రామచంద్రరావు సహా అసువులు బాసిన ఎస్ఎఫ్ఎ పూర్వ విద్యార్థులకు సంతాపం తెలుపుతూ తీర్మానాన్ని ఎస్ఎఫ్ఎ ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి ఏజే రమేష్ ప్రవేశపెట్టారు. దీనికి ముందు ఎస్ఎఫ్ పతాకాన్ని సీనియర్ పూర్వ విద్యార్థి కొండపల్లి పావన్ ఆవిష్కరించగా... మరో విద్యార్థి ఉన్నం లక్ష్మీనారాయణ రాజ్యాంగ ప్రవేశిక పఠనం ప్రతిజ్ఞ చేయించారు. ఎస్ఎఫి పూర్వ విద్యార్థుల వేదిక కన్వీనర్ ఎం.సుబ్బారావు, ఎస్ఎఫ్ఎ ఆత్మీయ సమ్మేళనం కన్వీనర్ వెల్లంపల్లి శ్రీనివాసరావు, విప్లవ్ కుమార్, అనురాధ, కళ్యాణం వెంకటేశ్వరరావు అధ్యక్షవర్గంగా ఈ ఆత్మీయ సమ్మేళనం కొనసాగింది.

# కళలను సంస్కృతిని కాపాడుకోవాలి

**జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్**

**ఖమ్మం కల్చరల్ నవంబర్ 24, ప్రభాతవార్త**

కళలను సంస్క ృతిని ఇతిహాసాలను కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ ముజీమిల్ ఖాన్ కోరారు ఆదివారం రాత్రి నెల నెల వెన్నెల కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు మొబైలు టీవీల వలన సంస్క ృతి దెబ్బతిని పోయిందని ఆయన ఆందోళన చేశారు వరద బాధితుల సహాయం కోసం గణపతి మండపాల్లో డొనేషన్ డబ్బాలను ఏర్పాటు చేయగా రెండు రోజుల్లోనే 28 లక్షలు సహాయం లభించిందని ఆయన పేర్కొన్నారు.ఖమ్మం జిల్లా నే ఒక గొప్ప జిల్లా ఆ జిల్లాకు నేను కలెక్టర్ గా రావడం అంటే ఎన్నో పుణ్యాలు చేసుకుంటే కానీ ఇక్కడ పనిచేయలేం అని అన్నారు అటువంటి చక్కటి అవకాశం ఈ జిల్లా కలెక్టర్ చేసే అవకాశం నాకు వచ్చింది ఎందుకంటున్నాను అంటే నేను రావడమే ఆలస్యం వరదలు ముంచెత్తిన సందర్భంలో ఈ జిల్లా ప్రజలు ఏ స్థితిలో ఉన్న ఎక్కడ ఉన్నా ఇక్కడ వరద బురదలో మేము నడుస్తుంటే ఆ సమస్యలు మాకు వెల్లువెత్తుతుంటే మా పక్కనే ఉంటూ మేమున్నాం సార్ మన ప్రజలు మన జిల్లా మేము ఆదుకుంటాం అంటూ విశాలమై న హృదయంతో మనం ఈ వరదలను ఎదుర్కొన్నాం. ఇది మనం సాధించిన గొప్ప విజయం మన ప్రజల యొక్క మానవత్వ హృదయానికి ఇది ప్రతీక అలాగే ఇంత చక్కటి కార్యక్రమం నిర్వహిస్తూ ఆత్మీయంగా నన్ను ఎంతో ప్రేమగా ఆహ్వానించిన నిర్వాహకులు ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను మనందరి మీద ఇప్పుడు ఒక బాధ్యత ఉన్నది అది ఇటువంటి సంస్క ృతి ని కాపాడుకునే మంచి కార్యక్రమాలకు మనం మరింత తోడ్పాటు అందించాలని ఇటువంటి కార్యక్రమాలలో మన ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను మీ కార్యక్రమానికి నా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెల్లడించారు. తొలు తకీర్తిశేషులు శ్రీమతి నాగభతిని మాలతి గారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్ పూలదండ నివాళులు అర్పించారు నాగబత్తిన మాలతి జీవిత సాఫల్య అవార్డును డాక్టర్ వనం కృష్ణవేణి కి కలెక్టర్ అందజేశారు శ్రీమతి నాగభతిని మాలతి గారి జీవిత సాఫల్యం పురస్కార గ్రహీత శ్రీమతి వనం కృష్ణవేణి మాట్లాడుతూ మానవత్వం మూర్తిభవించిన మహాతల్లి శ్రీమతి డాక్టర్ నాగబత్తిని మాలతి గారు ఆమె చేతి వంట తిని ఆమె ప్రేమ ఆప్యాయతలు పొందిన దానిని నేను అటువంటి మహాతల్లి జీవిత సాఫల్య పురస్కారం మొదటి పురస్కారమే నాకు చేయటం నాకెంతో సంతోషాన్ని ఇస్తుంది అది కూడా జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా భక్త రామదాసు కళాక్షేత్రంలో చేయడం గర్వంగా ఉన్నదని అన్నారు.అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ గారిని నిర్వాహకులు డాక్టర్ నాగబత్తిని రవి ఏఎస్ కుమార్ శ్రీమతి వేల్పుల విజేత మొట్టమొరీ జగన్మోహన్రావు తదితరులు శాలువాతో సత్కరించి అభినందించారు. ఎనభై మంది కళాకారులకు చీరలను పంపిణీ చేశారు

## గాంధీనగర్ లో అదుపుతప్పి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టిన కారునలుగురికి స్వల్ప గాయాలు

*భూపాలపల్లి (గణపురం) నవంబర్ 24 ప్రభాతవార్త*

మండలంలోని గాంధీనగర్ సమీపంలో ఆదివారం సాయంత్రం కారు అదుపుతప్పి 11 కెవి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే వరంగల్ కు చెందిన కలికోట శంకరమూర్తి ఆయన భార్య భాగ్యలక్ష్మి వారి కుమారుడు మనోజ్ తో పాటు వారి బంధువైన రజిని తో కలిసి వరంగల్ నుండి గణపురం మండల కేంద్రంలోని బంధువుల ఇంటికి కారులో వస్తున్న క్రమంలో గాంధీనగర్ మూలమలుపు దాటి మిషన్ భగీరథ బైపాస్ రోడ్డు వద్ద గణపురం వెళ్లే కల్వర్టు సమీపంలో అతివేగంగా వచ్చి 11 కేవీ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. మిషన్ భగీరథ ప్రధాన పైపులైను లీకేజీ వల్ల గుంతలు ఏర్పడి రోడ్డు ప్రమాదకరంగా మారింది కారు నడుపుతున్న వ్యక్తి మట్టి రోడ్డును అంచనా వేయలేక కారు అద్భుతప్పింది కుడివైపున ఉన్న కరెంటు స్తంభాన్ని ఢీకొని కాలువలో పల్టీ కొట్టింది జర ఈ ప్రమాదంలో శంకరమూర్తి ఆయన కుమారుడు మనోజ్ వారి బంధువు రజినికి స్వల్ప గాయాలు కాగా శంకరమూర్తి భార్య భాగ్యలక్ష్మి కి మెడకు గాయాలు కాగా 108 వాహనంలో వారిని గ్రామస్థులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో 11 కెవి విద్యుత్ సరఫరా నిలిచిపోయి ఉండడంతో పెను ప్రమాదం తప్పింది. వెంటనే అప్రమత్తమైన విద్యు సిబ్బంది విద్యుత్ పునరుద్ధరణ కోసం ట్రాన్స్కొ ఏఈ వెంకటరమణ ఆధ్వర్యంలో మరమ్మతు పనులు చేపట్టారు.



## రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీకొట్టిన కారు.!

### తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి

*భూపాలపల్లి , నవంబర్ 24, ప్రభాతవార్త :*

భూపాలపల్లి జిల్లా కేంద్రం మంజూరు నగర్ లో రేటింగ్ లైన్ వెళ్లే దారికి రోడ్డు దాటుతున్న వ్యక్తిని కారు అతివేగంగా వచ్చి ఢీకొనడంతో తీవ్ర గాయమై అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. ఈ ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గణపురం మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన మిట్టపల్లి కొమురయ్య(52) అనే వ్యక్తి భూపాల్ పల్లి కి వచ్చి తిరిగి గొల్లపల్లి కి వెళ్ళినందుకు 8 ఇన్లైన్ మూలమలుపు తిరుగుతున్నాడు. ఈ క్రమంలో పరకాల వైపు నుంచి భూపాలపల్లి వైపుకు వచ్చే కారు అతని అతివేగంగా ఢీకొంది దీంతో కింద పడిపోయిన ఆయన తలకు తీవ్ర గాయమై రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు గతంలో వాచ్మెన్ గా ప్రస్తుతం ఇంటివద్దే వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిసింది. అతనికి సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియ రాలేదు. కాగా విషం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని వంద పడగల ఆసుపత్రికి తరలించారు ప్రమాద పరిస్థితిని స్థానికులను అడిగి తెలుసుకున్నారు.



## ధాన్యంతో సంపూర్ణ ఆరోగ్యం

*సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 24 ప్రభాతవార్త*

నిత్యం ధాన్యంతో శారీరక ఆరోగ్యం, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని నారాయణపురంలోని శ్రీమాన్ నారాయణ పిరమిడ్ ధా్యన మందిరం వ్యవస్థాపకురాలు దేశిడి ప్రభావతి అన్నారు. శ్రీమాన్ నారాయణ పిరమిడ్ ధ్యాన మందిరం వార్షికోత్సవం సందర్భంగా శనివారం పెద్ద ఎత్తున ధ్యానులు శాఖాహార ర్యాలీని ఆదివారం నిర్వహించారు. ధ్యాన మందిరం వద్ద సామూహికంగా ధ్యానం చేశారు. కార్తీక వన భోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి సహజంగా ఉండే విశ్వామయ ప్రాణశకిత పిరమిడ్ ఆకారంలో ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పిరమిడ్‌లో కూర్చుని ధ్యానం చేస్తే శరీరంలోని 2.72 లక్షల నాడులు శుద్ధి




అవుతాయన్నారు. ప్రతి ఒక్కరు శాఖాహారులుగా మారాలన్నారు. పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ మూమెంట్ ప్రతినిధులు దేశిడి నరేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, నాగార్జున సాగర్‌లోని తిరుమలనాథ పిరమిడ్ వ్యవస్థాపకులు సతీష్, చిట్యాల పిరమిడ్ వ్యవస్థాపకులు కిరణ్‌కుమార్‌రెడ్డి, పున్న పాండు, కుకట్‌పల్లి ధ్యానీ లక్ష్మీ, పదా ్మచారి, బాలరాజు, గోపాల్, సత్తయ్య తదితరులున్నారు.

## తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా సదస్సు పోస్టర్ల ఆవిష్కరణ

*సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 24 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఈ నెల 26న నిర్వహించే తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఆ సంఘం మండల కన్వీనర్ రాచకొండ రమేష్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రజక వృత్తిదారులు ఎదురొ ్కంటున్న సమస్యలను ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ నెల 26న భువనగిరిలో పెన్షనర్ల భవనంలో జరిగే ఈ సదస్సుకు తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య హాజరవుతారన్నారు. రజకులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుపై చర్చిస్తామన్నారు. రజకులు సామాజికంగా, రాజకీయంగా ఎదగడానికి



ఉపయోగపడే పలు అంశాలను సదస్సులో చర్చిస్తామన్నారు. ఈ సదస్సుకు అధిక సంఖ్యలో రజకులు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాచకొండ రామచంద్రం, శ్రీను, యాదయ్య, నర్సింహా, జంగయ్య, పరమేష్, చిన్న నర్సింహా, వట్టిపల్లి బుచ్చయ్య, అయితరాజు నర్సింహా, అయితరాజు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నమిలలో ఘనంగా పుట్టపర్తి సాయిబాబా జన్మదిన వేడుకలు.

*రాజాపేట నవంబర్ 24 ప్రభాతవార్త.*

రాజాపేట మండలం నమిల గ్రామంలో భగవాన్ పుట్టపర్తి సాయిబాబా జన్మదిన వేడుకలు శనివారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ, ప్రత్యేక భజన పాటలు, కేక్ కట్ చేసే సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి భక్తులు ప్రజలు పాల్గొన్నారు. పుట్టపర్తి లో జరిగే కార యక్ర ్మానికి రాజ పేట మ ండలం నుండి అధిక స ంఖ్యలో తం ్లి వెళ్లారు. పుట్టపర్తి లో జన్మదిన వేడుకల్లో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు.



## అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప మాలాదారణ భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, నవంబర్ 24 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం పోలిశెట్టి చంద్రశేఖర్‌గుప్తా జ్ఞాపకార్థం ఆయన సతీమణి పోలిశెట్టి రమాదేవి, కుమార్తె రమ్యలు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, సుక్క సుదర్శన్, తిరందాసు జగన్నాథం, అనంత రామయ్య చౌదరి, పెద్దగోని రమేష్‌గౌడ్, గుండెబోయిన అంజయ్య, కుంటల శశికాంత్, తూర్పాటి వెంకటేశం, పస్తం కృష్ణ, రామకృష్ణ, అలాటిపల్లి మల్లికార్జున్‌రెడ్డి తదితరులున్నారు.

## కొనసాగుతున్న అయ్యప్ప మాలాదారణ భక్తులకు అన్నదానం



*చౌటుప్పల్, నవంబర్ 24 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా 4వ రోజు ఆదివారం ఎర్ర్వ సురేష్-రమ్యశ్రీ దంపతుల కుమారుడు భార్గవ్ రాం ధన దిపేష్, కుమార్తె సుజనిలు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సింహా, సన్నిదాన గురుస్వాములు ఉప్పునూతతల నర్సింహా, చెవగోని మహేష్‌గౌడ్, ఐతరాజు శ్రీనివాస్, బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, కళ్లెం నాగరాజు, మేకల అనిల్, మీసాల శ్రీకాంత్, జగన్, చెరుకు రాకేష్, మార్గం శేఖర్, అప్పిడి శేఖర్‌రెడ్డి, శివ, చెవ్వగోని శ్రావణ్, శ్రీకాంత్, గుండు రాజు తదితరులున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష

### , ముగ్గురికి జరిమానా

*భూపాలపల్లి (గణపురం) నవంబర్ 24 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో నిర్వహించే డ్రంక్ అండ్ డ్రైవ్ లో నలుగురు వ్యక్తులను భూపాలపల్లి కోర్టు జడ్జ్ రామచంద్ర రావు ముందు హాజరు పరిచినట్లు గణపురం ఎస్సై రేఖ అశోక్ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన వ్యక్తులకు ఒకరికి 2 రోజులజైలు శిక్ష తోపాటు జరిమానా విధించడం జరిగిందని,ముగ్గురు వ్యక్తులపై జరిమానా విధించినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ..గ్రావ ాలలో ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు విధించడం జరుగుతుందని, వాహనదారులు మద్యం సేవించి వాహన నడపరాదని, ఒకవేళ మద్యం సేవించి పట్టుబడితే జైలుకే అని హెచ్చరించారు,నంబర్ ప్లేట్లు లేని వాహనాలు కనిపిస్తే సీజ్ చేస్తామని, మైనర్ లకి వాహనాలు ఇచ్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు

# చెత్త వ్యర్థాలను కాలబెడుతూ పర్యావరణానికి

## గామాల్లో నిరూపయోగంగా డంపింగ్ యార్డులు



నడికూడ,ప్రభాతవార్త: గ్రామాలలో సేకరించిన చెత్త వ్యర్ధాలను కాలబెడుతూ పర్యావరణాన్ని కలుషితం చేస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారు.గ్రామాలను స్వచ్ఛతగా ఉంచే లక్ష్యంగా గత ప్రభుత్వంలో పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా ప్రతీ గ్రామంలో డంపింగ్ యార్డులు నిర్మించడం జరిగింది.కాని అవి ప్రస్తుతం నిరూపయోగంగానే కనపడుతున్నాయి.గ్రామాల్లో ఇండ్ల నుండి తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి గ్రామ శివారులో నిర్మించిన డంపింగ్ యార్డులో వేరువేరుగా ఏర్పాటు చేసిన వాటిలో వేసి అందులో వేసిన చెత్తతో వర్మీకంపోస్ట్ ఎరువు తయారు చేయడం జరుగుతుంది.కాని మండలంలోని ఏ గ్రామంలో కూడా కంపోస్ట్ ఎరువు తయారు చేసిన దాఖలాలు లేవు.అధికారులు పట్టించుకోకపోవడంతో గత ప్రభుత్వంలో నిర్మాణం చేపట్టిన నుండే అవి నిరూపయోగంగానే ఉన్నాయి.ప్రతీ గ్రామంలో చెత్త సేకరణకు గ్రామంలో ఇతర పనులకు ఒక ట్రాక్టర్ ట్రాలీ గ్రామపంచాయతీ నిదుల నుండి కొనుగోలు చేయడం జరిగింది.అంతే కాకుండా తడి పొడి చెత్తను వేరు వేరుగా వేయడం కోసం ప్రతీ ఇంటికి తడి పొడి చెత్త బుట్టలను కూడా ప్రభుత్వమే పంపిణీ చేయడం జరిగింది.ప్రతీ ఇంటి నుండి చెత్తను సేకరించి గ్రామంలో నిర్మించిన డంపింగ్ యార్డ్‌లో డంప్ చేయాల్సి ఉంటుంది.ఆ డంపు చేసిన చెత్తతో వర్మీ కంపోస్ట్ తయారు చేయాల్సి ఉంది. కాని అధికారుల నిర్లక్ష్యంతో ఏ గ్రామంలో కూడా వర్మీ కంపోస్ట్ తయారు చేయకుండా ప్రభుత్వ లక్ష్యం నీరుగారించారనే ఆరోపణలు ఉన్నాయి.లక్షలు ఖర్చు చేసి నిర్మించిన డంపింగ్ యార్డులను లక్షణంగా వదిలేశారనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. డంపింగ్ యార్డులో వేరు వేరుగా వేసిన చెత్తతో కంపోస్ట్ ఎరువు తయారు చేయడం మాట అటుంచితే గ్రామాల్లో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డు పక్కన డంపు చేసి కాలబెడుతూ పర్యావరణ కాలుష్యం చేస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.చెత్తలో ఉండే వ్యర్థాలను కాలపెట్టడం వలన పర్యావరణ కాలుష్యంతో పాటు దానితో వెలువడే పొగ వలన రకరకాల వ్యాదులు వస్తాయి.అధికారులు పట్టించుకొని చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# కాటారం వార్త

## ముగిసిన ఎన్ఎంఎంఎస్ పరీక్షలు

మహబూబాబాద్,నవంబర్24,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాకేంద్రంతో పాటు తొర్రూరు పట్టణంలో ఆదివారం జరిగిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి తెలిపారు. మొత్తం నాలుగు సెంటర్లలో 837మంది అలాటమెంట్ కాగా 805మంది విద్యార్థులు హాజరైయ్యారని 32మంది గైర్హాజరైనట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో నలుగురు చీఫ్ సూపరింటెండెంట్‌లు, నలుగురు డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌లు, ఫ్లయింగ్‌స్క్వాడ్ బృందం నాలుగు సెంటర్లను సందర్శించినట్లు పెర్కొన్నారు.



## అయ్యప్పదేవాలయంలో మహాన్నదానం

నర్సంపేట, నవంబర్ 24, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో ఆదివారం ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో ఆలయ అధ్యక్షుల కమిటీ బృంధం కార్యనిర్వహణలో మహాన్నదానంలో దాతలుగా గట్టు మహేష్‌బాబు, ఎస్‌కే పాషా ఆగ్రో ఇండస్ట్రీస్, నీలం వెంకటేశ్వర్లు అరుణ, సాయిశ్రీహాస్పిటల్ డా.దారావత్ రామచందర్, డా.హైమావతి పెళ్లి రోజు సందర్భంగా ఆలయంలో అర్చకులు తివారి పూజా విధానంలో అధ్యక్షుల చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారి అభిషేకంలో పాత్రులై పూజలు నిర్వహించారు. స్వామివారి నైవేద్యం దాతలు శిరస్సుపై ధరించి శరణు ఘోషతో పడిమెట్లపై జ్యోతులు వెగిగిస్తూ మాలాదార స్వాములకు నైవేద్యం సమర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సైఫ సురేష్, కార్యదర్శి చింతల కమలాకర్‌రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, మాదారపు చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, రాజశేఖర్, బండారుపల్లి చెంచారావు, బీరం రవీందర్‌రెడ్డి, శ్రీరాం కిరణ్, పాలకుర్తి శ్రీనివాస్, వనజినపల్లి శ్రీను, అనంతుల రాము, శ్రీరాముల శంకరయ్య, దొడ్డ వేణు, మల్యాల రాజు, శ్రీరాముల కార్తిక్, భరత్, స్వామి, కాట రఘు, స్వామిలతో పాటు సరిపడు



ఆలయ గురుస్వాములు, అర్చకులు, గందె సంజీవరావు, మర్రి యాదగిరి, గుమస్తా దేశి రాము, శ్రీధర్, మర్రి రాజు, బీరం నాగిరెడ్డి దేశి సాయిపటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణి

చెన్నారావుపేట, నవంబర్ 24, ప్రభాతవార్త



మండలంలోని లింగాపురం గ్రామంలో బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును కాంగ్రెస్ నాయకులు అందించారు. గ్రామానికి చెందిన గుగులోతు లక్ష్మి ఇటీవల అనారోగ్యానికి గురైంది. దీంతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంది. ఈ మేరకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో రూ. 51వేల విలువ చేసే చెక్కును మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ సర్పంచ్ తప్పెట రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచిక్క కుమారస్వామిల చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో గొట్టె శివ, తలెబోయిన రాజు, రెడ్డబోయిన ఐలయ్య, గొట్టె మల్లేష్, తలెబోయిన బక్కయ్య, రాజబోయిన కుమార్, మూగల రాకేష్, పల్లాటి మహేందర్, ఒరంగంటి రత్నాకర్, రేణుకుంట్ల చంద్రమౌళి, తాళ్లపల్లి సారంగం, గుగులోతు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది

దుగ్గొండి, నవంబర్ 24, ప్రభాతవార్త

క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని పాఠశాల డైరెక్టర్ పోతరాజు రవి, ప్రిన్సిపాల్ పోతరాజు అనితలు అన్నారు. మండల కేంద్రం స్పార్క్ టెక్నో స్కూల్ పాఠశాల విద్యార్థులు కరాటే పోటీల్లో వివిధ విభాగాల్లో పాల్గొని గోల్డ్‌మెడల్ సాధించారు. నేషనల్ లెవల్ మార్షల్ ఆర్ట్ ఛాంపియన్‌షిప్ ఆర్గనైజేషన్ బై టిజిఎం స్పోర్ట్స్ మెమోరియల్ ఆర్ట్ ఆర్గనైజేషన్ నిర్వహించిన కరాటే ప్రోగ్రామ్‌లో స్పార్క్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో విద్యార్థులు మొదటగా గోల్డ్ మెడల్ సాధించారు. అన్యశ్రీ, సాయిప్రియ, అరవింద్, గణపతి, సాయిశివ సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థులు చంద్రు, అక్షిత్, పవన్‌తేజ, చరణ్‌వేధన్, చరణ్‌లు సిల్వర్‌మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే పోటీలు ఆత్మస్థయిర్యాన్ని పెంపొందిస్తాయన్నారు. విద్యార్థులు చదువుతో



పాటు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. అనంతరం విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆటలతో మానసిక శరీరక దారుడ్యన్ని పెంపొందిస్తుందన్నారు.

## అధిక దిగుబడి లో రారాజు గీనెక్స్ సీడ్స్

కాటారం, నవంబర్ 24, ప్రభాతవార్త

కాటరం మండల కేంద్రంలో సోదారి లింగమూర్తి రైతు పొలంలో జీనెక్స్ సీడ్స్ కంపెనీ వారి ఆధ్వర్యంలో రాజా (దొడ్డు ) రకం పై క్షేత్ర ప్రదర్శన చేసినట్లు తెలిపారు. దీనినీ రైతులు పెద్ద ఎత్తున వచ్చి సందర్శించి మంచి మేలు అయినా దొడ్డు రకం అని తెలుపటం జరిగిందన్నారు. ఈ రకం ఎత్తు తక్కువ పెరగటం వల్ల రోగాలను తట్టుకొని ,గాలి మరియు వానలకి పడి పోకుండా ఉండటం వల్ల అధిక దిగుబడినిస్తుందని కంపెనీ ప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు ఏరియా సేల్స్ మేనేజర్ రాజశేఖర్ , ఫీల్డ్ స్టాఫ్ రాకేష్ మరియు డీలర్ క్రాంతి కుమార్ ట్రేడర్స్, మరియు గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్రామీణ వైద్యులు ఐక్యగా హక్కులు సాధించుకోవాలి

నవంబర్ 24, ప్రభాతవార్త

గ్రామీణ వైద్యులు ఐక్యగా ముందుకెళ్ళుతూ హక్కులు సాధించుకోవాలని తెలంగాణ ఆర్ఎంపీ,పిఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ గౌడ్ పిలుపునిచ్చారు.ఆదివారం మండలంలోని కొయ్యూర్ నాగులమ్మ ఆలయ ఆవరణలో మండల అధ్యక్షుడు కుక్కడపు అశోక్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు కార్యక్రమానికి ముందుగా కార్తీక మాసంలో భాగంగా నాగులమ్మ అమ్మవారికి దీపారాధన నిర్వహించారు. అనంతరం మాట్లాడారు నియమ, నిబంధనల పాటించాలని,పరిమితినికి మించిన వైద్యం చేయొద్దని,ప్రథమ చికిత్స మాత్రమే చేయాలన్నారు.ప్రభుత్వం గ్రామీణలకు వ్యతిరేకంగా లేదన్నారు.పారా మెడికల్ శిక్షణ తరగతులు పున :ప్రారంభం కోసం ఆయా నియోజకవర్గ వర్గాల్లో, మండలాల్లో ప్రభుత్వానికి వినతిపత్రాలు అందజేయాలన్నారు.గ్రామీణ వైద్యులు ఐక్యంగా ముందుకు వెళుతు హక్కులు సాధించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి బాలరాజు,అధికారప్రతినిది చెవురి రాజేందర్,ఉపాధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్,సంయుక్త కార్యదర్శి ముడుతనపల్లి ప్రభాకర్,ఈసి మెంబర్ లింగన్నపేట శ్రీనాథ్, మాజీ జిల్లా కార్యదర్శి భూమయ్య,మండల కోశాధికారి చొప్పరి రాజయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,గౌరవ అధ్యక్షుడు సత్యనారాయణ, మాజీ కార్యదర్శి రమేష్,సీనియర్ వైదులు వొన్న తిరుపతి రావు,శ్రీదర్,లక్ష్మీ రాజాం,చెంద్రమోగిలి పాల్గొన్నారు.



# 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

*పర్వతగిరి, నవంబర్ 24, ప్రభాతవార్త*

75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని మహాత్మజ్యోతిబాపూలే 134వ వర్ధంతి, డా.బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిలను ఘనంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి అన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల కన్వీనర్ వల్లందాస్ వెంకటేశ్వరు ఆధ్వర్యంలో కార్యక్రమానికి వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి హాజరై మాట్లాడుతూ ఈ నెల 26న 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని, ఈ నెల 28న మహాత్మ జ్యోతిరావుపూలే 134వ వర్ధంతి, డిసెంబర్ 6న డా.బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని, భారత రాజ్యాంగం వర్ధిల్లాలి అనే జెండా ఆవిష్కరణ చేయాలని, రాజ్యంగ పీఠిక, విద్యా సంస్థల అదేవిధంగా యువజన సంఘాల ఆధ్వర్యంలో చదివి వినిపించాలని ప్రతిజ్ఞ చేయాలని మహనీయుల వర్ధంతి వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని, మహాత్మజ్యోతిరావుపూలే, అంబేద్కర్ ఆదేశాలను కొనసాగించాలని



భారతరాజ్యంగమే ఈ దేశానికి దిశ నిర్దేశం అని, భారత రాజ్యాంగం లేనిదే పరిపాలన లేదన్నారు. యువత మహనీయులను ఆదర్శంగా తీసుకొని సమాజాన్ని చైతన్య పరచాలన్నారు. ఈ సందర్భంగా వారు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు డా.శ్రీనివాస్, జిల్లా ధర్మయ్య, దండంపల్లి సైదులు, హర్షం దర్గాస్వామి, బొట్ల వెంకటేశ్వర్లు, బానోతు భాస్కర్‌నాయక్, రామావత్ దీప్లానాయక్, బొట్ల ప్రభాకర్, మురళి, యాకోబు, కుమారస్వామి, గొలుసుల యాకయ్యయాదవ్, దస్రునాయక్‌లు పాల్గొన్నారు.

# 8 ఏండ్లు నిండిన యువతి యువకులు ఓటును నమోదు చేసుకోవాలి

## తహసీల్దార్ కల్వల సత్యనారాయణ.

*శాయంపేట, నవంబర్ 24, ప్రభాతవార్త :18*

ఏండ్లు నిండిన యువతి యువకులు ఓటును నమోదు చేసుకోవాలని స్థానిక తహసిల్దార్ కె. సత్యనారాయణ అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కొత్త ఓటర్ నమోదు, ఓటు సవరణ స్పెషల్ క్యాంప్ అండ్ డే లో భాగంగా ఆదివారం మండలంలోని శాయంపేట,గోవిందాపూర్, తహరాపూర్, పెద్దకోడపాక, జోగంపల్లి, మైలారం 42వ పోలింగ్ కేంద్రాలను తహసిల్దార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎల్వో లు, సూపర్ వెజర్స్ అన్ని గ్రామాల పోలింగ్ కేంద్రాల్లో నియమించడం జరిగిందన్నారు. 1.1.2025 కొత్తగా 18 సం.రాలు నిండిన వారికి, పేర్ల మార్పు, తొలిగింపులకై ఫారం 6, 7,8 పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని అన్నారు. అనంతరం మైలారం జోగంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తాసిల్దార్ తనిఖీ చేశారు. రైతులు వడ్లను తూర్పాల పట్టి తేమ శాతం 17 ఉండేలా చూడాలని మిల్లర్ల నుండి ఏదైనా సమస్యలు ఉంటే తాహసిల్దార్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.లారీ యజమానులు ఇబ్బంది



పెడితే తనకు తెలియజేయాలని పేర్కొన్నారు. లారీ యజమాని ఫోన్ నెంబర్ 9393934385 అందుబాటులో ఉంటుందని రైతులకు తెలియజేశారు.ఈ పర్యవేక్షణలో తహసిల్దార్ తో పాటు గిర్దవర్,అదనపు గిర్దవర్ ,రమేష్ కన్న, రమేష్ సీనియర్ అసిస్టెంట్ అచ్చారావు, జూనియర్ అసిస్టెంట్ లు శైలజ,తులసీమోహన్ ,రాజు ,సత్యనారాయణ మండల బిఎల్వో లు ఉన్నారు.

# నవంబర్ 26 న దేశ వ్యాప్తంగా జరుగుతున్న రైతు కార్మిక సమ్మెకు యంసిపిఐ(యు) సంపూర్ణ మద్దతు

## యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

*నవంబర్ 24 ప్రభాతవార్త బాలసముద్రం*

:కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు దేశ సంపదను కట్టబెడుతూ రైతు కూలీ కార్మిక వర్గాలను పీల్చి పిప్పి చేస్తున్న తీరు కు వ్యతిరేకంగా, రైతు పండించిన పంటలకు మద్దతు దరల చట్టాన్ని అమలు చేయాలని, పార్లమెంటు సాక్షిగా రైతులకు ఇచ్చిన హామీ లను అమలు చేయాలని ఎం సి పి ఐ (యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదగోని రవి అన్నారు. కార్మిక చట్టాలను సవరించె విదానాన్ని ఉపసంహారణ చేసుకోవాలి అని, కార్పోరేట్ లకు అనుకూలంగా చేస్తున్న చట్టాలను రద్దు చేయాలని, గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని రద్దు చేసే కుట్రలను ఉపసంహారణ చేయాలని, ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ,అదిక దరలను అరికట్టాలని నవంబర్ 26 వ తేదీన దేశ వ్యాప్తంగా రైతు, కూలీ, కార్మిక ప్రజా సంఘాల పోరాట వేదికల ఆద్వర్యంలో జరుగుతున్న ఆందోళన కార్యక్రమాలను, సమ్మె ను జయప్రదం చేయాలని ఇచ్చిన జాతీయ సంఘాల పిలుపు కు యంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ఇస్తున్న దని అన్నారు. ఈ ఆందోళన కార్యక్రమాలను అన్ని వర్గాల ప్రజలు సంపూర్ణ మద్దతు ఇచ్చి జయప్రదం చేయాలని యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు నిస్తు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# పంచారామానికి ఆదివారం మూడవ సూపర్ లగ్జరీ బస్సు

*నవంబర్ 24, ప్రభాతవార్త బాలసముద్రం :*

పంచారామానికి ఆదివారం రాత్రి 7 గంటలకు వరంగల్ 1 డిపోకు చెందిన సూపర్ లగ్జరీ బస్సు 38 మంది ప్రయాణికులతో బయలుదేరిందని వరంగల్ 1 డిపో మేనేజర్ శ్రీ వంగల మోహన్ రావు తెలియజేశారు. సోమవారం ఉదయం అమరావతి చేరుకొని అక్కడనుండి భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట వెళ్లి ఒకే రోజు ఐదు పుణ్యక్షేత్రాలు దర్శించుకుని తిరిగి సోమవారం రాత్రి బయలుదేరి మంగళవారం ఉదయం హనుమకొండకు చేరుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ 1 డిపో మేనేజర్ వంగల మోహన్ రావు తో పాటు హనుమకొండ డిపో మేనేజర్ ధరమ్ సింగ్ మరియు వరంగల్ వన్ డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ కుమార్, హనుమకొండ బస్టాండ్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పబ్బాల వెంకటేశ్వర్లు మరియు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



# అన్నిధానాలకన్న అన్నదానం మిన్న



*గంగారం నవంబర్24ప్రభాతవార్త*

గంగారాం మండలంలోని కోమాట్లాగూడెం కోదండరామలయం లో అయ్యప్పస్వాములు కుటిరం ఏర్పాటు చేసుకున్నారు ఆయ ప్పసా ్వములకు,అదే గ్రామానికి చెందిన దుర్గం యమిని రవి దంపతులు స్వాములకు అన్నదానం చేశారు ఈ సందర్భంగా రామాలయంలో కుటిరం ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వాములకు ప్రతిరోజు అన్నదానం చేస్తున్న అన్నదాతలకు ఆలయ చైర్మెన్ సైపా సురేష్ కృతజ్ఞతలు తెలిపారు ఈ అన్నదాన కార్యక్రమం లో కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు




# మైలారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 24*



మైలారం జెడ్ పి ఎస్ ఎస్ ఉన్నత పాఠశాలలో 2022 2023లో ఎస్ఎస్సి సెకండరీ స్కూల్ విద్యను అభ్యసించి, చదువుకున్న పాఠశాల మీద ఉన్న ప్రేమతో పూర్వ విద్యార్థుల ఏకగ్రీవమై వారి యొక్క గురువులను సన్మానించి వారి యొక్క బాల్య గుర్తులను నెమర వేసుకొని పాఠశాలను మొత్తం సందర్శించి ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో మైలారం ఎస్ఎస్సి పూర్వ విద్యార్థులు వీరన్న మధు, కోల నాగరాజు, పి బిక్షపతి, సతీష్, సిద్దు, స్వప్న, సునీత, ప్రవీణ్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# అకాల మరణం చెందిన మిత్రుడు సైదులు, తల్లి అండాలు కుటుంబాన్ని పరామర్శించిన 19998 బ్యాచ్ మిత్ర బృందం

*రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 24:*



రాయపర్తి మండల కేంద్రంలోని గ్రామానికి చెందిన మచ్చ సైదులు, వారి తల్లి గారైన మచ్చ అండాలు హఠాన్మరణం చెందిన విషయాన్ని తెలుసుకుని మచ్చ సైదులుకు 98 బ్యా కి చెందిన మిత్రులు. అందరూ కలిసి వారి యొక్క కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని నింపే ప్రయత్నం చేసినారు అదేవిధంగా కుటుంబానికి వారి వంతు సహాయంగా ఒక క్వింటా బియ్యం ఇచ్చినారు, మిత్రుడు చనిపోయిన నాలుగు నెలల లోనే వారి అమ్మగారు కూడా చనిపోవడంతో, మిత్ర బృందం వారి యొక్క కుటుంబాన్ని ఓదార్చి ధైర్యాన్ని నింపారు. తోటి మిత్రుని కుటుంబానికి ఇలా జరిగిందని శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో కుంట ప్రభాకర్, మచ్చ రాజు, మచ్చ శివరాజ్, చిన్నాల రాజు, హరి శంకర్, గూడ రాజు, ఎర్ర లింగయ్య, మహమ్మద్ రఫీ, మహమ్మద్ అప్సర్, మహమ్మద్ సర్వర్, మిత్రురాలు సరిత, సోమేందర్, రమేష్, మచ్చరమేష్, శ్రీనివాస్ సోడెం తదితరులు పాల్గొన్నారు.

# మాలల సింహ గర్జనను విజయవంతం చేయండి

*హసన్ పర్తి, నవంబర్ 24, ప్రభాతవార్త.*

మాలల హక్కులకై డిసెంబర్ 1న హైదరాబాదులో జరగనున్న మాలల సింహగర్జనకు హనుమకొండ జిల్లా నుండి పెద్ద ఎత్తున మాలలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని మాల మహానాడు హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోతరాజు ప్రభాకర్ కోరాడు. ఈ సందర్భంగా సింహ గర్జన పోస్టర్ను మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ సమీపంలో ఆయన ఆవిష్కరించాడు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో మాల మహానాడు సభ్యులు చుక్క ప్రభాకర్, పోతరాజు మల్లికార్జున్, పోతురాజు గణేష్, పోతరాజు రమేష్, ప్రసాద్, పప్పుల గణపతి, లిల్లీ, పోతురాజు రాజేందర్, సారంగం తదితరులు పాల్గొన్నారు. ఈరోజు హసన్ పర్తి గ్రామములోని ప్రధాన రహదారైనా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో డిసెంబర్ 1న జరిగే మాలల సింహ గర్జన సమావేశం లో మాలలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఆ యొక్క సమావేశాన్ని దిగ్విజయం చేయగలరని హసన్ పర్తి మాల మహానాడు మండల అధ్యక్షుడు అయిన పోతురాజు ప్రభాకర్ కోరడం జరిగింది.



# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

ధాన్యం కొనుగోలు పక్రియపై ఆరోపణలు అవాస్తవం

రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మిల్లర్స్ కి సాకరించాలి

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్



**ములుగు, నవంబర్ 24, ప్రభాతవార్త :** రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ద్యేయమని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారమే రైతుల ధాన్యాన్ని మిల్లుల్లో దింపుకోవడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు పక్రియ పై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని పేర్కొన్నారు. అక్కడక్కడ కొందరు రైతులకు తప్పడు సాంకేతలు ఇవ్వడం సరికాదని అన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి జిల్లాలో ని రైస్ మిల్లర్స్ కి సాకరించాలని కోరారు. వరి పంట కోసిన వెంటనే ధాన్యం ను అరబెట్టుకోవాలని సూచించారు. ముఖ్యంగా సన్న రకం ధాన్యం లో తాలు లేకుండా చూడటం తో తేమ శాతం 14శాతం నుండి 17 శాతం లోపు ఉన్నప్పుడే కొనుగోలు కేంద్రం కి తరలించాలని సూచించారు. అదేవిదంగా దొడ్డ రకం ధాన్యం లో సైతం తాలు లేకుండా చూడటం తో పాటు తేమ శాతం 17శాతం లోపు ఉండే విధంగా చూడాలని అన్నారు. అలా రైతు లు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తే జిల్లా లోని రైస్ మిల్లర్స్ నుండి రైతులకు ఎలాంటి ఇబ్బంది ఏర్పడదని తెలిపారు. సన్న ధాన్యం 1 క్వింటా వడ్లకి 67 కిలోల బియ్యం చొప్పున మిల్లర్స్ ప్రభుత్వం కు ఇవ్వాలని పేర్కొన్నారు. మాములుగా 1క్వింటా కి 60 కిలోల బియ్యం రావడమే కష్టమైన పరిస్థితి అలాంటిది 67 కిలోల చొప్పున ప్రభుత్వం కి మిల్లర్స్ బియ్యం అప్పగించాలని తెలిపారు. ఇలాంటి పరిస్థితిలో మిల్లర్స్ సమస్యలను రైతు లు అర్థం చేసుకొని నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు. గతంలో మన ధాన్యం ను పక్క జిల్లా కి తిసుకెళ్తే క్వింటా కి 10 నుండి 15కిలోల చొప్పున కట్టింగ్ చేసిన సంగతి తెలిసిందేనని అన్నారు. అలాంటి పరిస్థితి ఈ యేడాది మన రైతు లకు ఎదురు కాకుండా ఉండేందుకుగాను ధాన్యం ను ఎక్కువ గా మన జిల్లా లోనే దిగుమతి అయ్యేలా చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. కావున, రైతు లు సైతం తగు జాగ్రత్తలు తీసుకొని అటు సెంటర్ నిర్వహించే వారికి ఇటు మిల్లర్స్ కి సాకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం జిల్లాలో కొంతమంది రైతులు కె.ఎన్.ఎం 1638 రకం ధాన్యం సాగు చేసి పంటలు నష్టపోయారని, వచ్చే యాసంగి లో రైతులు 1010 దొడ్డ రకం ధాన్యం సాగు చేసి అధిక దిగుబడులు పొందాలని అన్నారు. రైతుల పట్ల మిల్లర్స్ గౌరవం తో నడుచుకోవాలని మిల్లర్స్ కి సూచించారు. అంతేకాకుండా జిల్లా లోని రైతు లు ఎలాంటి సమస్య ఉత్పన్నం అయినా తన నంబర్ 9948291816కి కాల్ చేసి సమాచారం అందిస్తే సమస్య పరిస్కారం కొరకు వెంటనే కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## పెండింగ్ సమస్యలు పరిష్కరించని పక్షంలో కార్యచరణ ప్రకటిస్తాం

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాడుగుల పర్వత రెడ్డి



**ములుగు, నవంబర్ 24, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ, ఉద్యోగులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని, లేనిపక్షంలో కార్యాచరణ ప్రకటిస్తామని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాడుగుల పర్వత రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్టీయు భవనంలో ఎస్టీయూ ములుగు జిల్లా అధ్యక్షులు శిరుప సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ, ఉద్యోగులకు ఇచ్చిన అనేక హామీలను వెంటనే పరిష్కరించాలని, అదేవిధంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉద్యోగులకు రావలసిన డి ఏ లను వెంటనే ప్రకటించాలని, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు పరచి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పే రివిజన్ కమిషన్ నుండి నివేదికలు తెప్పించుకొని 1 జూలై 2023 నుండి ఉపాధ్యాయ, ఉద్యోగులందరికీ నూతన పే స్కేలు వర్తింపజేయాలని కోరినారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఆదర్శ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి గిరిజన ఆవాసంలో ఒక గిరిజన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయాలని, అనేక యాజమాన్యాల పరిధిలో ఉన్న విద్యాసంస్థలను ఏకీకృతం చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి అన్ని సమస్యలను పరిష్కరించి ఈనాటి ప్రభుత్వము ఉద్యోగ, ఉపాధ్యాయ ఫ్రెండ్లీ ప్రభుత్వం అని నిరూపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామసుబ్బారావు, హెడ్ క్వార్టర్ సెక్రటరీ పోల్ రెడ్డి, జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



**చెన్నారావుపేట, నవంబర్ ॥, ప్రభాతవార్త** మండలంలోని పాపయ్యపేట గ్రామంలో మండల యువ మోర్చ నాయకులు వంశీకృష్ణ- కావ్య దంపతుల వివాహ వేడుకలు ఆదివారం జరిగాయి. కాగా బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, బిజెపి జిల్లా నాయకుడు కంబంపాటి పుల్లారావులు పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఈ కార్య క్రమంలో మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్, జిల్లా నాయకుడు వనపర్తి మల్లయ్య, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీరామ్, దామెరుప్పుల శేఖర్, కూనమల్ల పృద్వీరాజ్, మామిడాల రమేష్, నర్సింహ స్వామి, రమేష్, యువ మోర్చ జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, పట్టణ ఎస్టీ మోర్చ అధ్యక్షులు బాణోతు రాజేందర్, మండల సోషల్‌మీడియా ఇంచార్జి కీసరి సాంబరాజు, మండల సీనియర్ నాయకులు కందాల చంద్రమౌళి, మరాఠి ఉప్పలయ్య, కొండ్లె లక్ష్మీనర్సయ్య, మరాఠి విజయ్‌కుమార్, మేరుగు యాకయ్య, నారాయణ, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట కోర్టులో ఈ సేవా కేంద్రం ప్రారంభం



**నర్సంపేట, నవంబర్ 24, ప్రభాతవార్త** పట్టణంలోని కోర్టులో ఆదివారం ఈ- సేవ కేంద్రాన్ని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.నరసింహారావు, గౌరవ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాథే వీడియో లింకేజ్ ద్వారా ప్రారంభించారు. ఈ సేవా కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయికుమార్, న్యాయమూర్తి, కే.చండీశ్వరిదేవి, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్టపాక రవి, కార్యదర్శి సిలువేరు కిరణ్‌కుమార్, ఏ.జీ.పీలు కే.సంజయ్ కుమార్, బి.శివ, న్యాయవాదులు, కొమ్ము రమేష్‌యాదవ్, మోటూరి రవి, నారగోని రమేష్, ఠాకూర్ సునీల, బొట్ల పవన్, నాగుల రమేష్, అశోక్, వీరేష్, స్రవంతి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## భారత కమ్యూనిస్ట్ పార్టీ శతిజయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

*ములుగు, నవంబర్ 24, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా కేంద్రంలోని బిసి భవన్ లో యండి అంజద్ పాష అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లిఖార్జునరావు మాట్లాడుతూ డిసెంబర్ 26వ, తేదీన జరిగే 100 సంవత్సరాల సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలను వాడవాడలా శతజయంతి ఉత్సవాల పేరుతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు,, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను అమలు చేయడం లో వైఫల్యం చెందుతున్నారు వెంటనే కార్మికులకు, రైతులకు, మహిళలకు, ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు రైతులు పండించిన పంటలు కొనుగోలు ఉధ్రుతం చేయాలని పోడు భూములకు పట్టాలు అందించాలని డిమాండ్ చేశారు అలాగే ములుగు మండలం లోని బొగ్గుల వాగు పైన డ్యామ్ నిర్మించినట్లయితే ఈ ప్రాంతంలో అనేక గ్రామాలకు సాగునీరు అందుతుంది అన్నారు. అందులో భాగంగా పార్టీని బలోపేతం చేయడానికి అందురు క్రుషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఐ జిల్లా సహయ కార్యదర్శి జంపాల రవీందర్, ములుగు మండల కార్యదర్శి ముత్యాల రాజు,వెంకటాపూర్ మండల కార్యదర్శి బండి నర్సయ్య, జిల్లా సమితి సభ్యులు ఇంజం కొమురయ్య, జక్కుల అయిలయ్య, నాయకులు బోడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ తో రైతులకు ఎంతో మేలు

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్



**ములుగు, నవంబర్ 24, ప్రభాతవార్త :** భారత్ పెట్రోల్ బంక్ ను ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ తో కలిసి ప్రారంభించిన ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, ములుగు పిఎసిఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి ఆదివారం రామచంద్రపురం గ్రామానికి చెందిన పోరిక ఫుల్ సింగ్ నిర్మించిన భారత్ పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి పెట్రోల్ బంక్ యజమాని ఫూల్ సింగ్ కు శుభాకాంక్షలు తెలియజేసిన ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్. ఈ కార్యక్రమంలో ములుగు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి చాంద్ పాషా, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్, ములుగు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లక్కీ, రామచంద్రపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, జీవుల నాయక్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే గ్రామాల అభివృద్ధి

*ఏటూరునాగారం రూరల్, నవంబర్ 24(ప్రభాతవార్త ).*

ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని రోటరీ క్లబ్ సభ్యులు టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు ఉన్నారు. ఆదివారం మండలంలోని శంకరాయిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 30 మంది వైద్యులతో సుమారు 3000 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసింహారావు మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో మీ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామాల్లోని ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి వారి వారి అనారోగ్య సమస్యలకు చికిత్సలు పొందారున్నారు. అనారోగ్య సమస్యలు వస్తే వెంటనే చికిత్సలు పొందాలని నిర్లక్షయం చేసి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దన్నారు. మారుమూల గ్రామాల ప్రజలకు మరింత వైద్యం చేరువ అయ్యేందుకు నావంతు కృషి చేస్తానన్నారు. ప్రజా సేవ చేయడం అదృష్టం.. మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి. ప్రజాసేవ చేయడం అదృష్టమని మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. లక్ష్మీ నరసింహా రావు ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేపడు తున్నారన్నారు. ఎంతోమంది ఆసుపత్రికి వెళ్తే తన వంతు సాయం చేస్తూ అండగా నిలుస్తున్నాడన్నారు. రోటరీ క్లబ్ వైద్యులు తరలివచ్చి ఉచితంగా సేవలు చేయడం ఈ ప్రాంతంలోని ప్రజల అదృష్టం అన్నారు. అవసరమైన



శాస్త్ర చికిత్సలు తక్కువ ఖర్చుతో కూడా చేయడానికి ఇక్కడికి వచ్చిన ఆసుపత్రి వైద్యులు సానుకూలంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు శారు ప్రభాకర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ కాకులమర్రి ప్రవీణ్ కుమార్, రోటరీ సభ్యులు ప్రదీప్ రావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గడదా సు సునీల్ కుమార్, వలి బాబా, మల్లారెడ్డి, తాడూరి రఘు, మందుల షాపుల అధ్యక్షుడు అజ్మత్ ఖాన్, కంటి ప్రముఖ వైద్య నిపుణులు శరత్, వైద్యులు విజయ్ కుమార్, నరేష్, సతీష్, ప్రసాద్, సుదాకర్, రాజేశ్వర్ రెడ్డి, ఉత్తమ్ ప్రవీణ్, ఏ మంత్ రెడ్డి, లక్ష్మణ్, దివ్య ధాత్రి, శ్రీపాల్, చరణ్, ప్రతీక్ రెడ్డి నేహా, ప్రశాంతి మోహన్, ఉదయ్ భాస్కర్ రెడ్డి, పదిన పృథ్వి, అర్చన, గాయత్రి, గీతిక, ఐశ్వర్య, మండల నాయకులు కోట నరసింహులు, ఈశ్వర్, బాసాని శేఖర్, పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే





*వాజేడు ప్రభాత వార్త :*

మావోయిస్టు చేతిలో హతులైన ఉయిక రమేష్, ఉయిక అర్జున్ కుటుంబాలను ఆదివారం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు పరామర్శించారు. ప్రభుత్వం తరఫున బాధిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు ప్రభుత్వం నుంచి రావలసిన ఎక్స్ గ్రేషియా ప్రభుత్వ ఉద్యోగం త్వరగా వచ్చేటట్లు చేస్తానని హామీ ఇచ్చారు. పిల్లల చదువు చూసుకుంటుందని అపోహలు లేకుండా మనోధైర్యంతో ఉండాలని వారికి అందించారు.ఎటువంటి సహాయం తనను సంప్ర దించాలని తమ పార్టీ నాయకులు అండగా ఉంటారని కావాలన్నా నిర్భయంగా అడగాలని అన్నారు. ఉయిక అర్జున్ పిల్లలను బాగా చదువుకోవాలని ప్రోత్సహించారు. ఇరు కుటుంబాలకు తన వంతు కొద్ది మొత్తంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇరు కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం తరఫున సీతక్క మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తోపాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యలు తీసుకెళ్తానని అన్నారు. ఈ సందర్భంగా ఇరు కుటుంబాలతో కోయ భాషలో మాట్లాడి వారి సమస్యలను సావధానంగా విన్నారు. ఎమ్మెల్యే తో పాటు వెంకటాపురం సి ఐ బండారు కుమార్, ఎస్సై హరీష్, కాంగ్రెస్ నాయకులు దంతులూరి ప్రసాద్ బాబు,విక్రాంత్,కళ్యాణ్, ఎల్లయ్య, ఆదినారాయణ, ఖాజావలి, రాణి మేకల రాంబాబు, కాళీ, తదితరులు పాల్గొన్నారు. వివాహ రెసెప్షన్ కి హాజరైన ఎమ్మెల్యే మండల పరిధిలోని ధర్మవరంలో కాంగ్రెస్ నాయకుడి కట్ల నర్సింహా చారి కుమార్తె వివాహ రెసెప్షన్ కి హాజరైన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే తో పాటు పేరూరు ఎస్సై కృష్ణప్రసాద్ పి ఏ సి యస్ అధ్యక్షులు అంజయ్య,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు కాంతి కోసం లైట్లు ....ఆహ్లాదానికి మొక్కలు

**ఎట్టకేలకు ప్రజలకు బరోసా తెచ్చిన సీతక్క పర్యటన**
**త్వరలో సెంట్రల్ లైట్లు, ఆహ్లాదానివ్వనున్న మొక్కలు**
**హర్షం వ్యక్తం చేసిన కస్తూర్బా బాలికలు, ఉపాధ్యాయులు**
**ప్రయాణికుల కల నెరవేరిందని మంత్రి సీతక్క**

**తాడ్వాయి, నవంబర్ 24, ప్రభాతవార్త:** ప్రయాణికులకు కాంతి కోసం లైట్లు, మొక్కలు నాటడంతో ఆహ్లాదానిస్తాయి. అందుకోసమే మండల కేంద్రమైన తాడ్వాయిలోని మేడారం వెళ్లే ఆర్చి గేట్ నుండి గిరిజన ఆశ్రమ హైస్కూల్ వరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేయగా, గ్రామ పంచాయతీ సిబ్బంది రెండు రోజులుగా శ్రమించి అంతా సిద్ధం చేశారు. ఈ క్రమంలో భాగంగానే మంత్రి సీతక్క కలెక్టర్ దివాకర్ టిఎస్ మొక్కలు నాటారు. మేడారం ఆర్చి గేట్ సమీపంలో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్, పూల మొక్కలతో పాటు రకరకాల మొక్కలు నాటారు. కస్తూర్బా బాలికలు, ఉపాధ్యాయులు మంత్రి సీతక్కకు పూల మాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గత ఏడాది క్రితమే ఈ సెంట్రల్ లైట్లు ఏర్పాటు చేస్తే ప్రయాణికులు వెలుతురులో ఉండేవారని, రకరకాల పూల మొక్కలు ఆహ్లాదానిచ్చేవి. ఇందుకు ప్రభుత్వం కోట్లు నిధులు మంజూరు చేసింది. అధికారులు పట్టించుకోకపోవడం, కాంట్రాక్టర్ నిర్లక్షం వనులు ఫెండింగ్‌లో పడ్డాయి. ఇక నుండి పనులన్నీ చకచకా అవుతాయి. బాలికలు బాగా చదువుకొని ఉన్న స్థాయిలో ఉండా



లన్నారు . ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ , తన కోసం ఎదురు చూసిన అందరికీ మంత్రి సీతక్క కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యమ్రంలో మండల పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ మృధిరాజ్, తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, ఎంపిడివో వసూణా రాణి, ఎంపివో శ్రీధర్‌రావు, ఎండి ముజాఫర్ హుస్సేన్, ఇనుపకొట్టు సత్యం, పాక సాంబయ్య, సింగిల్ విండో డైరెక్టర్ జగన్, ఫీల్డ్ అసిస్టెంట్ రఘుపతి, ఆషాడపు మల్లయ్య, పస్ర సీఐ రవీంధర్, తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఏటూరునాగారం వార్త

# వైభవోపేతంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

**బాబా ఆలయానికి కార్తీక శోభ**

**ఏటూర్‌నాగారం, నవంబర్ 24, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో పవిత్ర కార్తీక మాసం సందర్భంగా ఆదివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు యల్లా ప్రగడ భాను ప్రకాష్ శర్మ బృంధంచే పూజలో పాల్గొన్న 27 మంది దంపతులచే ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గణపతి, నవగ్రహ మండప పూజ నిర్వహించి శ్రీ రమ సహిత సత్యనారాయణస్వామి వ్రత మహత్యాన్ని తెలుపుతూ పంచమ ఆధ్యాయాలు వివరించడం భక్తి శ్రద్దలతో భక్తులు ఆలకించి పుణ తులైనారు. సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాల సందర్భంగా ఆలయ కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆలయ కమిటినీ ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి బచ్చు సతీష్ కుమార్, కోశాధికారి చిందుకూరి వెంకట్రావు, ఆలయ కమిటీ సభ్యులు, మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# సమగ్ర సర్వే కంప్యూటర్ నమోదును పరిశీలించిన జడ్పీసీఈవో

**దుగ్గొండి, నవంబర్ 24, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సమగ్ర సర్వే కంప్యూటర్ నమోదును జడ్పీ సీఈవో రాంరెడ్డి ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుని నమోదును పూర్తిస్థాయిలో నమోదు చేయాలన్నారు. తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. నమోదును వారం రోజుల్లో పూర్తి చేయా లన్నారు.ఈ కార్యక్రమంలో సీపీవో ప్లానింగ్ అధికారి గోవిందరాజు, ఎంపిడివో డా.అరుందతి, ఎంపివో శ్రీధర్‌గౌడ్‌పాల్గొన్నారు.



# విద్యార్థులకు పౌష్టికాహారం అందేవిధంగా చేయాలి

**దుగ్గొండి, నవంబర్ 24, ప్రభాతవార్త** విద్యార్థులకు పౌష్టికాహారం అందేవిధంగా చేయాలని ఎంఆర్వో రవిచంద్రారెడ్డి అన్నారు. మండలం లోని గిర్నిబావి మహాత్మజ్యోతిరావుబాపూలే గురుకుల పాఠశాల దుగ్గొండి బీసీ హాస్టల్‌ను ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మెను ప్రకారం పౌష్టికాహారం అందేవిధంగా చేయాలన్నారు. హాస్టల్‌లో మౌళిక వసతులు కల్పించే విధంగా చేయాలన్నారు. అనంతరం వంటగదిని స్టాకు రూమ్‌ను విద్యార్థి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు కాస్మాటిక్ బిల్లులు నెలకు ఎంత వస్తుందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# మన్యంలో మైనింగ్ మాఫియా...





మొదటిపేజీ తరువాయి

సెలవు రోజుల్లోనూ, రాత్రి వేళల్లో అడ్డూఅదుపు లేకుండా అక్రమంగా గ్రావెల్ రవాణా చేస్తూ లక్షలాది రూపాయలు అక్రమంగా అర్జిస్తున్నారు. అయినా సంబంధిత అధికారులు పట్టి పట్టనట్లు చోద్యం చూడటం గమనార్హం.వెంకటాపురం మండలం వీరభద్రవరం రెవెన్యూ పరిధిలో సెలవు దినాల్లో అధికారుల పర్యవేక్షణ లేకుండా గ్రావెల్ క్వారీ నుండి ఈ అక్రమ రవాణా మూడు పువ్వులు.. ఆరు కాయలుగా కొనసాగుతోంది. ఈ అక్రమ మైనింగ్ దందాను అధికారులు ఎవరూ అడ్డుకోకపోవడంతో ఆ శాఖ అధికారులకు పెద్ద మొత్తంలో ముడుపులు ముట్టాయని ఆదివాసీ సంఘాల నుండి ఆరోపణలు బలంగా విన్పిస్తున్నాయి. అధికారుల అండతో అక్రమ మైనింగ్ దందాకు అలవాటు పడినగుత్తేదారు గ్రావెల్ తోలకానికి ములుగులోని అసిస్టెంట్ మైనింగ్ అండ్ జియాలాజి శాఖ నుండి తాత్కాలిక అనుమతులు పొందినట్లు తెలుస్తోంది. రెవిన్యూ అధికారులకు మైనింగ్ అధికారులు చట్ట విరుద్ధ సమాధానాలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఏజెన్సీ ప్రాంతానికి సంబందించిన మైనింగ్ అధికారులకు ఆదివాసీ చట్టాల పై పూర్తి అవగాహన లేకపోవడంతోనే ఏజెన్సీ వనరులు విద్వసం అవుతున్నాయని గిరిజనులు పేర్కొంటున్నారు.దాన్ని అడ్డుట్టుకొని గుత్తేదారు ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా గ్రావెల్ తవ్వడం పైన ఆదివాసీ సంఘాలు బగ్గుమంటున్నాయి.

## పెసా చట్టాలకు పాతర... అక్రమ మైనింగ్ మాఫియా జాతర...

షెడ్యూల్డ్ చట్టాల ప్రకారం మైనింగ్ జరిగే గ్రామం లో ముందుగా పెసా గ్రామసభ జరపాలి. పెసా గ్రామసభ ఆమోదం పొందాలి. పెసా గ్రామసభ తీర్మానం ఆధారంగా రెవిన్యూ శాఖ ఎన్ఓసి జారీ చేయాలి.ఎన్ ఓ సి, పీసా గ్రామసభ తీర్మాణాన్ని ఆధారంగా చేసుకొని మైనింగ్ శాఖా అనుమతి జారీ చేయాల్సి ఉంటుంది.కానీ ఇందుకు భిన్నంగా మైనింగ్ శాఖ అధికారులు వ్యవహరించారని ఆదివాసీ సంఘాల నుండి ఆరోపణలు వినపడుతున్నాయి.ములుగు మైనింగ్ శాఖా నుండి తాత్కాలిక అనుమతులు పొంది ఆ తర్వాత రెవిన్యూ శాఖ నుండి ఎన్ ఓ సి పొందినాడని సమాచారం.ఈ రెండింటిని అడ్డుపెట్టుకొని గుత్తే దారు ఈ అక్రమ దందా కు తెర లేపేరని గుత్తే దారు పైన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ములుగు మైనింగ్ అండ్ జియాలాజి అధికారులు ఇచ్చిన తాత్కాలిక అనుమతుల్లో ఎక్కడ ఎంత డెప్త్ మైనింగ్ చేయాలి అనేది కూడా లేక పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పెసా చట్టాన్ని పరిగణలోకి తీసుకోకుండా షెడ్యూల్డ్ ఏరియాలో లో అనుమతులు ఎలా ఇస్తారని ఆదివాసీ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.పెసా గ్రామసభ అనుమతి లేకుండా మైనింగ్ అనుమతులు ఇవ్వరాదని సెక్షన్ 11(5) మైనింగ్ చట్టంలోనే ఉందనే విషయాన్ని ఖనిజ వనరుల శాఖా అధికారులు నిజంగానే మర్చి పోయారా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి.

## అధికారుల తీరు పైన మండిపడుతున్న ప్రజలు...

ప్రభుత్వ సంపదను కాపాడేందుకు మండల స్థాయి నుంచి యంత్రాంగం పని చేయాల్సి ఉంది. నిత్యం రెవెన్యూ, ఎంపీడీవో, అధికారులు ఈ ప్రధాన రహదారి నుండి పర్యటిస్తుంటారు. మండల కేంద్రానికి 8 కి.మీ. దూరంలో ఉన్న వీరభద్రవరం నుంచి ప్రతినిత్యం ట్రాక్టర్లు, టిప్పర్లతో అక్రమంగా గ్రావెల్ తోలకాలు జరుగుతున్నప్పటికి పట్టించుకోకపోవ డానికి కారణాలు ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు..

## గోదావరిలో ఐదు కిలో మీటర్లు రోడ్డుకి అనుమతులు ఎక్కడివి...?

గోదావరిలో ఎటువంటి అనుమతులు లేకుండా గుత్తే దారు సుమారు ఐదు కిలోమీటర్లు మేరకు గ్రావెల్ తో రోడ్డు వేయడం అందర్నీ విస్మయానికి గురి చేస్తోంది.గిరిజన చట్టాలను,మైనింగ్ చట్టాలను తుంగలో తొక్కి అక్రమ రోడ్డు వేస్తున్నా అధికారులు పట్టించుకోక పోవడంతో అధికారుల తీరు పైన అనుమానానికి తావిస్తోంది. ప్రజా ధనానికి పెద్ద ఎత్తున గండి కొడుతున్న ఈ అక్రమ గ్రావెల్ తవ్వకాలను తక్షణమే



నిలుపుదల చేయాలని స్టానిక గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.షెడ్యూల్డ్ చట్టాలను మైనింగ్ శాఖా అధికారులుపట్టించు కోకపోవడం పైన సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

## గుత్తేదారులకు అనుకూలంగా మైనింగ్ శాఖ అనుమతులు.. సిద్దబోయిన.సర్వేశ్వర్ రావు, తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి.

ఎల్టీఆర్,పెసా చట్టం అమల్లో ఉన్న ప్రాంతంలో పైసా గ్రామసభ అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్ లు చేస్తున్నారు. తహసీల్దార్ ఎన్ ఓ సి ఇవ్వడం పైన పలు అనుమానాలు వ్యక్తం అవుతోంది. గుతేదారుకు మైనింగ్ అధికారులకు కొమ్ము కాస్తున్నారు. గుత్తే దారుకు అనుకూలంగా మైనింగ్ శాఖా అధికారులు ఇచ్చిన అనుమతి పత్రాన్ని రెవిన్యూ అధికారులు సోషల్ మీడియాలో పెట్టడం, పలు చర్చలకు తావిస్తోంది. ఎల్ టి ఆర్ చట్టాన్ని అమలు చేయమంటే నోరు మెదపని రెవిన్యూ శాఖ అక్రమార్కులకు అండగా నిలబడం దుర్మార్గమైన చర్య..

## ఆ అధికారి గ్రావెల్ తవ్వకాలకి పెసా గ్రామసభ అనుమతులు అవసరం లేదన్నారు : తాహశిల్దార్ లక్ష్మీరాజయ్య ,వెంకటాపురం

ప్రభాతవార్త ప్రతినిధి గ్రావెల్ తీయడానికి పెసా గ్రామసభలు నిర్వహించి అనుమతులు ఇచ్చారా అని తాహశిల్దార్ లక్ష్మీరాజయ్య ,వెంకటాపురం వారిని చరవాణిలో అడుగుగా... వారు ఈ విషయంపై మాట్లాడుతూ... ఇతరులు ఇదే అంశంపై తనను వివరణ అడుగుగా... ములుగు ఏడి మైన్స్ వారిని పెసా గ్రామసభ అనుమతులు లేకుండా గ్రావెల్ తీయవచ్చా అని తాను ఏడి మైన్స్ వారిని అడుగుగా,గ్రావెల్ తీయడానికి పెసా గ్రామసభ అనుమతులు అవసరంలేదని,ఇసుక తీయడానికి మాత్రమే పెసా గ్రామసభ అనుమతులు అవసరమని ఆ అధికారి చెప్పారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గ్రావెల్ తవ్వకాలకి పెసా గ్రామసభ అనుమతులు, తీర్మానాలు లేకుండా ఏ నిబంధనల ప్రకారం గ్రావెల్ తవ్వకాలకి ఏడి మైన్స్ నుండి అనుమతులు ఇచ్చారో సంబంధిత శాఖ అధికారి వివరణ తీసుకుందామని చరవాణిలో ప్రయత్నిస్తే సదరు అధికారి అందుబాటులోకి రాలేదు.








# సర్వేడేటా ఎంట్రీ కీలకమైంది..

### వలసవెళ్లిన వారి వివరాలు ఫోన్‌కాల్ ద్వారా సేకరించాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

సర్వే డేటా ఎంట్రీ కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకూడదని వలస వెళ్లిన వారి వివరాలను ఫోన్‌కాల్ ద్వారా సేకరించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఆదివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కలెక్టర్‌తో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ జనగామ జిల్లాకు సంబంధించి ఇంటింటి సర్వే పూర్తయ్యిందని, ఇంకా ఎవరైనా తమ కుటుంబ వివరాలను ఇవ్వాల్సి ఉంటే గ్రామంలో అయితే పంచాయతీ సెక్రటరీకి, మున్సిపల్ వారు అయితే వార్డు ఆఫీసర్‌లకు గానీ 7673971836 / 8466851968/ 9948187334 నంబర్లకు ఫోన్‌చేసి వివరాలను రెండురోజుల్లో ఇవ్వాల్సిందిగా క్షేత్రస్థాయి అధికారుల ద్వారా ప్రజలకు తెలియచేయడం జరిగిందని తెలిపారు. అలాగే సేకరించిన సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు సరిపడా డేటా ఎంట్రీ ఆపరేటర్లను తీసుకోవడం జరిగిందని, జిల్లా, మండలస్థాయి అధికారుల పర్యవేక్షణలో సర్వే వివరాలు పక్కాగా నమోదు అయ్యేలా తగు ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రభుత్వ స్కూల్‌లో హాస్టళ్లలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశాలు జారీచేయడంతోపాటు జిల్లా, మండలస్థాయి అధికారులతో ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేసి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతుందా లేదా అనే అంశంపైన నివేదికలను తెప్పించుకున్నట్లుగా కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఉన్న అన్ని హాస్టళ్లలో పాఠశాలల్లో విద్యతోపాటు విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం అందేలా తగు జాగ్రత్తలు తీసుకుంటామన్నారు.



# అప్పుల బాధ తాళలేక వ్యక్తి మృతి

**ఐనవోలు,ప్రభాతవార్త**



అప్పుల బాధ భరించలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కొండపర్తి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది.ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపిన కథనం ప్రకారం అదే గ్రామానికి చెందిన మా చర్ల బాలరాజు(48)అప్పుల బాధ భరించలేక శనివారం రాత్రి ఇంటి సమీపంలో ఉన్న యాప చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుడి భార్య మాచర్ల శ్రీల త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.మృతు డికి ఒక కుమార్తె ఉన్నారు.

# ఘనంగా పద్మశాలి కార్తీక వనభోజన మహోత్సవం

## పాల్గొన్న మంత్రి కొండా సురేఖ.. మేయర్, కార్పొరేటర్లు

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్

వరంగల్ తూర్పు నియోజకవర్గం ఖిలావరంగల్ లోని చింతల్ గ్రౌండ్ లో జరిగిన పద్మశాలి కార్తీక వనభోజన మహోత్స వానికి అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ గారికి వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమ నిర్వాహకులు, ప్రజలు మంత్రిని సాదరంగా ఆహ్వానించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మంత్రి సురేఖ ను నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించి.. జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, పూర్వీకులు మన ప్రయోజనాలను కోరి అనేక ఆచారాలను, సంప్రదాయాలను ఏర్పరిచారని, సామూహిక జీవన విధానాన్ని అలవాటు చేసే వన భోజన కార్యక్రమం అలాంటిదేనని అన్నారు. వన భోజనాలకు వచ్చిన వారికి పేరుపేరునా మంత్రి సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. ఆ రోజుల్లో ప్రజలు ఆధ్యాత్మిక, సామాజిక ప్రయోజనాలను ఆశించి వన భోజనాలు జరుపుకునేవారని అన్నారు. కానీ కాల క్రమంలో కులాల వారీగా వన భోజనాలు జరుపుకునే ఆచారం వచ్చిందని తెలిపారు. ఒకరి కోసం అందరూ, అందరి కోసం ఒకరూ సహకరించుకుంటూ పోతే ప్రజల మధ్య సహృద్భావ సంబంధాలు పెంపొంది వసుదైక కుటుంబంగా వర్ధిల్లుతాతమనీ, సత్సంబంధాలు పెరిగి ఉన్నతంగా ఎదగడానికి తోడ్పడుతుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. వన భోజనాలతో ప్రజల మధ్య సాన్నిహిత్యం పెరిగి, వైవాహిక సంబంధాలతో కుటుంబ బంధాలు మరింత బలపడతాయని మంత్రి అన్నారు. వన భోజనాల తర్వాత కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించుకోవడం అభినందనీయమని మంత్రి సురేఖ పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వం మన దేశ ప్రత్యేకత అని, విభజనలు లేకుండా పద్మశాలీలు అంతా ఐక్యంగా కొనసాగాలని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు. గతంలో తాను పద్మశాలీల హక్కుల సాధనకు, పద్మశాలీ సంఘాలకు కావాల్సిన సౌకర్యాల కల్పనకు పోరాటం పనిచేశానని, ఇదే ఒరవడిని కొనసాగిస్తున్నాని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. పద్మశాలి ఆడబిడ్డగా అందరి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తనన ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన నిర్వాహకులకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు.





# వరంగల్ వార్త

# మిత్ర బృందం ఆర్థిక సహాయం



**భీమదేవరపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త:**

మిత్రుని కుటుంబానికి మిత్ర బృందం ఆర్థిక సహాయం చేశారు. ఆదివారం నాడు ముల్కనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 198687 విద్యా సంవత్సర టెన్త్ బ్యాచ్ చెందిన మిత్రుడు అయినఎర్రబుజ్జ రవీందర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మిత్రుడు కుటుంబానికి తన చిన్ననాటి స్నేహితులు 25వేల ఆర్థిక సహాయాన్ని నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి .కనకయ్య, అరకాల .విక్రమ్, ఎండి .వహీద్, ముజ్జిగ. సంపత్, జోగుల .రవీందర్, చీరాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ అభివృద్ధికి కృషి చేస్తా

## సమావేశంలో పూర్వ విద్యార్థుల సంఘం నేత ఈవీ శ్రీనివాస్ రావు

**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :**

1980 విద్యా సంవత్సరంలో ఏర్పాటు చేయబడి ప్రస్తుత 2024 విద్యాసంవత్సరం నాటికి 44 ఏళ్ళు పూర్తి చేసుకున్న సంధర్భంగా వరంగల్ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ (044) కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థినుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని 04 జనవరి 2025 రోజున కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించతలపెట్టినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డా. రామ్ ప్రసాద్ ప్రకటించారు. ఈ మేరకు కార్యక్రమ నిర్వహణ సన్నాహక సమావేశాన్ని పూర్వ విద్యార్థినుల సంఘం ప్రతినిధులు అనితాజయంతి, శెట్టిపల్లి సౌమ్య, రమాదేవి, నిహారిక తదితరుల ఆధ్వర్యంలో ఆదివారం రోజున ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు, పూర్వ విద్యార్థుల సంఘం నేత ఈవీ శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారి సహకారంతో మహిళా పాలిటెక్నిక్ కళాశాల సమగ్ర అభివృద్ధికి తనవంతు తోడ్పాటునందిస్తానని వెల్లడించారు. ఈ సంధర్భంగా విద్యార్థినులు ఈవీ శ్రీనివాస్ రావు కు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించారు అనంతరం మర్యాదపూర్వకంగా వారిని సత్కరించారు. అనంతరం పిల్లలతో వాలీబాల్ ఆడుతూ వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పాలిటెక్నిక్ విద్యార్థుల జెఏసి రాష్ట్ర ఛైర్మన్ మేకల అక్షయ్ కుమార్, కళాశాల శ్రేయోభిలాశులు రిటైర్డ్ ఉద్యోగులు డా. వెంకటనారాయణ, మహేందర్, ప్రస్తుత భోదనా భోదనేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.



# మృతునీ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ నాయకులు...

**ప్రభాతవార్త, ఎల్కతుర్తి :**

మండలములో ధామెర గ్రామానికి చెందిన గొర్రె రాజు 48 శనివారం రోజున అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ధామెరకు సంబంధించిన కాంగ్రెస్ అద్యక్షులు ఉపాధ్యక్షులు కార్యకర్తలు కలిసి రాజు కుటుంబ సభ్యులకు 10000 రూ ఆర్థిక సహాయాన్ని అంద్నిచ్చినట్లు వారు తెలిపారు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మా కార్యకర్తల్లో ఎవ్వరు మృతి చెందిన చేదోడు వాదోడుగా ఉంటూ కార్యకర్తలను కంట్టికి రెప్పలగా చూసుకుంటామని ఈ సంధర్బంగా అన్నారు ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అద్యక్షులు ఠాకూర్ ర్నా సింగ్. ఉప అద్యక్షులు కడారి సుధీర్ (మాజీవైస్ ఎంపీపీ తనయులు)మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్ల రమణ రెడ్డి ఎంపీటీసీ గొర్రె అధాం కోశాధికారి మద్దే లక్ష్మణ్. ప్రధాన కార్యదర్శి పిల్లల నరేందర్ కడారి రాజేందర్ గ్రామ యూత్ అధ్యక్షులు కడారి బక్రీద్ సాతురి సదానందం చల్ల అనిల్ రెడ్డి ఉపాధ్యక్షులు అల్లపు ప్రశాంత్ సీనియర్ నాయకులు కరట్ల పెళ్లి రమేష్ గొర్రె కొమురయ్య మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ దయాకర్ రెడ్డి మొదలవు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లి కుటుంబానికి భరోసా కల్పిస్తామని ఈ సందర్భంగా అన్నారు..

# ప్రయాణికుడిని కాపాడిన మంత్రి సీతక్క...!

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తికి గాయాలు

## తాడ్వాయి నుండి చిన్నబోయినపల్లి మధ్యలో దుర్ఘటన

## మంత్రి వాహణంలో ఏటూర్‌నాగారం హాస్పిటల్‌కు తరలింపు





**తాడ్వాయి, నవంబర్ 24, ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి గాయపడి రోడ్డు పక్కనే పడి ఉండటాన్ని మంత్రి సీతక్క గమనించి కాపాడారు. ప్రయాణికులు తెలిపిన విధంగా తాడ్వాయి, చిన్నబోయినపల్లి మధ్యలో రోడ్డు దాటుతున్న ఓ ప్రయాణికుడిని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి వెళ్లింది. ఆ వ్యక్తి తలకు బలమైన గాయాలు తగిలి స్పృహ కోల్పోయి రోడ్డు పక్కనే పడి ఉన్నాడు. తాడ్వాయిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ముగించుకొని ఏటూర్‌నాగారం వైపుకు వెళ్తున్న మంత్రి సీకత్క అతడిని గమనించి తన వాహనాన్ని ఆపారు. మంచినీరు త్రాగించి తన వెంట కాంగ్రెస్ నాయకుల బృంధం పోలీసుల సహాయంతో ఏటూర్‌నాగారం ఆస్పత్రికి తన వాహనంలో తరలించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఏ గ్రామమో తెలుసుకొని కుటుంబ సభ్యులకు తెలిజేయమని పోలీసులకు, కాంగ్రెస్ నాయకులతో అన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి కొట్టుమిట్టాడుతూ ప్రాణాపాయంలో ఉన్నాడు. వెంటనే ఆదుకొని సహాయ, సహకారాలు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. క్షతగాత్రునికి మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి వైద్యులను మంత్రి ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రాణాపాయంలో ఉన్న ఆ వ్యక్తిని సీతక్క చూసి కాపాడటం రాష్ట్రంలోనే సంచలనమైంది. అన్ని శాఖల ఉద్యోగులు, పోలీసులు ఈ విషయం తెలియడంతో ఆమె సేవలను కొనియాడారు. ఈ సంఘటన సోషల్ మీడియాలో వైరల్ అవడంతో కాంగ్రెస్ నాయకులతో పాటు ఇతర పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆ సమయంలో మంత్రి సీకత్క అతడిని చూడకపోతే ఎండ తీవ్రత వల్ల మృతి చెంది ఉండేవాడు ఈ విషయాన్ని తెలుసుకున్న పలు గ్రామాల ప్రజలు, మహిళా సంఘాలవారు సీతక్క సేవలను కొనియాడారు.

# చికిత్స పొందుతూ మహిళ మృతి

**ఐనవోలు,ప్రభాతవార్త:**

కడుపునొప్పితో బాధపడుతూ మనస్థాప చెంది పురుగుల మం దు సేవించిన ఓ మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘ టన ఆదివారం చోటుచేసుకుంది.

ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపిన వి వరాల ప్రకారం నరసింహులగూడెం గ్రామానికి చెందిన కట్కూరి మమత కు కడుపులో గడ్డలై మూడేళ్ల నుం చి అనారోగ్యంతో బాధపడుతుంది. పలు ఆస్పత్రుల్లో చికిత్స పొంది నప్పటికీ తగ్గకపోవడంతో మానసికం గా బాధపడుతున్న క్రమంలో ఆమె కు తన భర్త ధైర్యం చెప్పేవాడు. ఈ క్రమంలో 19వ తేదీన తన ఇద్దరు కుమారులు పాఠశాలకు,ఆమె భర్త కృష్ణ పనికి వెళ్లగా మధ్యాహ్నం సమయంలో పురుగుల మందు సే వించి ఆత్మహత్యకు పాల్పడింది. బంధువులు చుట్టు పక్కల వారు చూసి ఆమె భర్తకు ఇట్టి సమాచా రం అందించారు.వెంటనే ఎంజిఎం ఆసుపత్రికి ఆమెను తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు ఎస్సై తెలిపా రు.మృతురాలు భర్త కట్కూ రి కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపా రు.మృతురాలికి ఇద్దరు కుమారు లు ఉన్నారు.

# వీఆర్‌ఏల సమస్యల పరిష్కారంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం

**జనగామ టౌన్, నవంబరు 24 ప్రభాతవార్త :** వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్రప్రభుత్వం వైఫల్యం చెందిందని వీఆర్‌ఏ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వంగురు రాములు అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.81, 85 ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 3797మంది61సంవత్సరాలు పైబడిన వీఆర్‌ఏ వారసులకు త్వరితగతిన నియామక ఉత్తర్వులు ఇప్పించాలని కోరుతూ జనగామ కలెక్టరేట్ ముందు ఆదివారం నిరసన తెలియచేశారు. అనంతరం అదనపు కలెక్టరన పింకేష్‌కుమార్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రంను అందచేశారు. అనంతరం నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన వీఆర్‌ఏ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వంగురు రాములు మాట్లాడుతూ వీఆర్‌ఏ సమస్యలను పరిష్కరించడంలో గత టీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రెండుకూడా పూర్తిగా వైఫల్యం చెందాయన్నారు. వీఆర్‌ఏలు రాష్ట్ర వ్యాప్తంగా 80రోజుల పోరాట ఫలితంగా గత ప్రభుత్వం 81, 85 జీవోలను విడుదల చేసిందని ఈ జీవోలను అనుసరించి రాష్ట్రంలో ఉన్న 20,555మంది వీఆర్‌ఏలలో 16758మంది వీఆర్‌ఏలకు వివిధ శాఖలలో ప్రమోషన్ ఇచ్చి సర్దుబాటు చేసిందన్నారు. అదే జీవోలో ఉండి మిగిలిపోయిన మిగతా 3797మందికి కూడా ఉద్యోగాలు ఇస్తాం అని జీవోలో పొందుపర్చడం జరిగిందన్నారు. కానీ గత 16నెలలుగా కాలయాపన చేస్తుంది కానీ ఈ ప్రభుత్వం వచ్చి 11నెలలు అవుతున్నా పట్టనట్లు



వ్యవహరిస్తున్నారన్నారు. డిసెంబరు 7వ తదేఈన పెద్దఎత్తున సంబరాలు చేసుకొనుటకు సిద్దం అయ్యిందని, జీవో వచ్చిన తరువాత ఇన్నినెలలు నిర్లక్ష్యం చేయడం అన్యాయం అన్నారు. ఈ ప్రభుత్వం మారిన తరువాత ఐదుగురు ఐఏఎస్‌లతో కమిటీ కూడా వేయడం జరిగింది కానీ గత ఎనిమిది నెలల నుంచి కమిటీ రిపోర్టు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందన్నారు. అసెంబ్లీ సమావేశాల ముందే వీఆర్‌ఏ వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటన చేయకపోతే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా తమ పోరాటాలను ఉధృతం చేస్తామని, పెద్దఎత్తున ఆందోళన చేయడానికి వీఆర్‌ఏ జాక్ సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లాకు చెందిన 61సంవత్సరాలు నిండిన వీఆర్‌ఏలు, వారి వారసులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## నేటి నుంచి కొనసాగనున్న ప్రజావాణి కార్యక్రమం

**జనగామ టౌన్, నవంబరు 24 ప్రభాతవార్త :** ప్రతీ సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం నేడు (ఈనెల 25 సోమవారం) నుంచి యధావిధిగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటింటి సమగ్ర సర్వే కారణంగా వాయిదాపడిన ప్రజావాణి కార్యక్రమం నేటినుంచి యధావిధిగా కొనసాగుతుందని, ప్రజలు వారివారి సమస్యల పరిష్కారంకోసం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో పరిష్కరించుకోవచ్చునని పేర్కొన్నారు.



## మార్కెట్‌చైర్మన్‌ను సన్మానించిన యాదవసంఘం నాయకులు

**పాలకుర్తి, నవంబరు 24 ప్రభాతవార్త :**



జనగామ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్‌ను ఆదివారం పాలకుర్తి మండలకేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో పాలకుర్తి పట్టణ కులపెద్ద గొల్ల సలేంద్ర సోమన్న యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం యాదవ సంఘం నాయకులతో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు సిద్దిరాజు యాదవ్, యాదవసంఘం నాయకులు చిలువేరు కృష్ణమూర్తి, వర్రె వెంకన్న, కత్తుల భిక్షపతి, కత్తుల యాకయ్య, బైకాని ఐలేష్, బెల్లి యుగేంధర్, పాండుకృష్ణ, మారబోయిన ప్రకాష్, యాదవసంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రతాప్‌రెడ్డి ఆర్థికసాయం

**బచ్చన్నపేట, నవంబరు 24 ప్రభాతవార్త :**



మృతురాలు కుటుంబానికి డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆర్థికసాయం అందించారని తమ్మడపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. తమ్మడపల్లి గ్రామానికిచెందిన నిరుపేద మహిళా దొమ్మాత లచ్చవ్వ మరణించగా డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి ఆదేశాల మేరకు లచ్చవ్వ కుటుంబ సభ్యులను కాంగ్రెస్‌పార్టీ తరుపున పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దాసరి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈసందర్భంగా గ్రామశాఖ తరుపున రూ.4వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రేణుక, కుమార్, కాశీ గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేయూలో భారత రాజ్యాంగ దినోత్సవం

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 24 ప్రభాతవార్త :** కేయూ లో ఈనెల 26(మంగళవారం)వ తేదీన భారత రాజ్యాంగ దినోత్సవాన్ని సెనెట్ హాల్‌లో కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేయూ ఉపకులపతి ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి మరొక అతిథి విశ్రాంత లా అధ్యాపకులు ఆచార్య విజయచందర్ పాల్గొనున్నారు. ఈకార్యక్రమంలో కేయూ మొదటి గేటునుంచి అంబేద్కర్ స్టాచ్యు వరకు, అంబేద్కర్ స్టాచ్యు నుంచి పరిపాలన భవనం వరకు పాదయాత్ర నిర్వహిస్తారని, అనంతరం వక్తలు మాట్లాడుతారని తెలిపారు.

## అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధం



**వెంకటాపురం అర్బన్, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం వి.ఆర్.కె.పురం పంచాయతీ, చొక్కాల గ్రామంలో ఆదివారం ఉదయం జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. కూలినాలి చేసుకొని జీవనం సాగిస్తున్న మచ్చా రవితేజ, సోదరుడు రాంబాబు వారి కుటుంబ సభ్యులంతా కూలి పనుల నిమిత్తం వెళ్లారు. ఆ సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇరుగుపొరుగు ప్రజానీకం వెంటనే అప్రమత్తమై, ఇంట్లో ఉన్న వంట గ్యాస్ సిలిండర్, పేలుడు పదార్థాలను బయట పడేశారు. విద్యుత్ శాఖకు సమాచారం తో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. గ్రామ యువకులు,ప్రజలు మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. రెక్కాడితే కాని డొక్కాడని ఆ పేద కుటుంబం కట్టుబట్టలతో రోడ్డున పడింది. ప్రభుత్వపరంగా తమ పేద కుటుంబాన్ని ఆదుకోవాలని అగ్ని బాధితులు, గ్రామస్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న వాహన తనిఖీలు

**వెంకటాపురం అర్బన్, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపురం చర్ల ప్రధాన రహదారిపై ఎదిర వద్ద ఆదివారం వెంకటాపురం పోలీసులు ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వచ్చే పోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి అపరిచిత వ్యక్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సివిల్ పోలీసు సబ్‌ఇన్స్‌పెక్టర్ కే.తిరుపతిరావు,ఆలుబాక బేస్ క్యాంపు సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న మాజీ మంత్రి

**పాలకుర్తి, నవంబరు 24 ప్రభాతవార్త :**



తన పేరుకు తగ్గట్టుగానే తన దయ హృదయాన్ని మరోసారి చాటుకున్నారు మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు. మహబూబాబాద్ జిల్లాకు వెళ్లుతున్న మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తొర్రూరు-పెద్దవంగర మార్గమధ్యంలో పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామ శివారు లావుడ్య తండా వాస్తవ్యులు లావుడ్య ఇస్తారు చిన్నకుమార్తె మార్గమధ్యంలో ఫిట్స్‌వచ్చి రోడ్డుపై పడిపోగా అది గమనించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తన వాహనాన్ని నిలిపివేసి వారికి సపర్యలుచేసి అంబులెన్స్‌కు ఫోన్‌చేసి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి ఆదుకున్నారు.

## బాధితుని కుటుంబానికి బాల్యస్నేహితుల భరోసా

**రఘునాథపల్లి, నవంబరు 24 ప్రభాతవార్త :**



రఘునాథపల్లి మండలం ఎల్లారెడ్డి గూడెంకు చెందిన గంపల పర్శరాములు ఇటీవల మృతిచెందగా ఆ కుటుంబానికి అతనితోకలిసి చదివిన చిన్ననాటి నాటి బాల్యస్నేహితులు ఆర్థికసాయం అందించి భరోసాగా నిలిచారు. కుటుంబానికి పెద్దదిక్కు అయిన పర్శరాములు ఇటీవల మృతిచెందగా భార్య, కుమారుడు, కుమార్తె ఉండగా వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు చిన్ననాటి స్నేహితులు ముందుకు వచ్చారు. పర్శరాములుతోపాటు 1999-2000సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న స్నేహితులు అందరు కలిసి ఆ కుటుంబానికి ఆర్థికసాయంగా రూ.40వేలు అందచేశారు. కార్యక్రమంలో మడికంటి మధు, రేగుల స్వామిరెడ్డి, ఇమ్మడిశెట్టి రఘు, డాక్టర్ లక్ష్మణ్, కదారి శ్రీనివాస్, ప్రవీణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణను న్యాయబద్ధంగా చేపట్టాలి

నర్సంపేట, నవంబర్ 24, ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణను న్యాయబద్ధంగా చేపట్టాలని లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు దాస్‌రామ్‌నాయక్ అన్నారు. నర్సంపేటలోని సిద్దార్థ డిగ్రీ కాలేజీ సెమినార్ హాల్లో ఆదివారం మధ్యాహ్నం నిర్వహించిన మానవ హక్కుల వేదిక పదవ జిల్లా మహాసభలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణను న్యాయబద్ధంగా చేపట్టి అన్ని వర్గాలకు సమన్యాయం దక్కేటట్లుగా చూడాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఒక విచిత్రమైన పరిస్థితి నెలకొని ఉన్నదని అది ఏమిటంటే రాష్ట్రంలో అధికారపక్షం ఉన్నది విపక్షం కూడా ఉన్నది కానీ ప్రజాపక్షమే లేదని ఆయన దుయ్యబట్టారు. ప్రజాపక్షం మాట్లాడే వాళ్లందరినీ ప్రభుత్వాలు నయానో భయానో బెదిరించి తమ పక్షాల్లో చేర్చుకొని ప్రజలకు ఒక గంతుక లేకుండా చేస్తున్నాయని వాపోయారు. మరో ముఖ్య వక్తగా విచ్చేసిన మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్ తిరుపతయ్య మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల కీలకమైన సమస్య అయినా రంగయ్య చెరువును రిజర్వాయర్‌గా మార్చే ప్రక్రియను వెంటనే మానుకోవాలని ముంపు బాధితుల పక్షాన గొంతు ఎత్తారు. రంగయ్య చెరువును రిజర్వాయర్‌గా మార్చే అవసరం ఎంత మాత్రము లేదని ప్రజలు




ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని కాబట్టి వారి కోరికను మన్నించి వెంటనే ఆ ప్రాజెక్టును రద్దు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బాదావత్ రాజు, రాష్ట్ర కార్యదర్శి హరికృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వి.దిలీప్, కార్యదర్శులు జి.పద్మజ, పి. శ్రీనివాస్, సభ్యులు, ఏ.శ్రీనివాస్, వి.వెంకటనారాయణ, పొన్నాల రమేష్, కర్ణాటక సమ్మయ్య, ఉయ్యాల సురేందర్, గణేష్, రంగయ్య, చెరువు పోరాట కమిటీ నాయకులు, ఆ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.




## మజీద్ ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే సహకారం

చెన్నారావుపేట, నవంబర్ 24, ప్రభాతవార్త

మండలంలోని జల్లి గ్రామ జామై మజీద్ ప్రహరి గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నిధులు కేటాయించారు. ఈ మేరకు మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలునాయక్, ముస్లిమ్ సోదరులు ఆదివారం ఎమ్మెల్యే స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారి విజ్ఞప్తి మేరకు గ్రామంలో ఉన్న మజీద్ ప్రహదారి గోడ నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిధులు కేటాయించిన ఎమ్మెల్యే దొంతికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మమహ్మద్ రఫీక్, ఉపాధ్యక్షులు యాకుబ్‌పాషా, ప్రధాన కార్యదర్శి ఆంకూస్, కోశాధికారి యాకూబ్‌పాషా, సహాయ కార్యదర్శి యాకూబ్, సభ్యులు ఇస్మాయిల్, నసీరోద్దీన్, సాహబెల్లి రఫీ, విజేందర్, అంబాల రంజిత్, ఇరుకుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఉద్యమకారుల సమితి నూతన కమిటీ ఎన్నిక

నర్సంపేట, నవంబర్ 24, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమితి నర్సంపేట పట్టణ నూతన కమిటీ ఎన్నిక నర్సంపేట పట్టణంలో తెలంగాణ ఉద్యమకారుల కమిటి ఆదివారం ఎన్నుకున్నారు. 2001 సంవత్సరం నుండి ప్రారంభమైన టిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నేత కేసిఆర్ అడుగుజాడల్లో నడిచి ఉద్యమంలో పాల్గొని ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని చివరికి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం కోసం అహర్నిషలు పనిచేసినటువంటి నర్సంపేట పట్టణ సీనియర్ నాయకులు అందరు కలిసి ఎన్నిక చేసుకున్న కమటి ఉమ్మడి వరంగల్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి దార్ల రమాదేవి బైరి తిరుపతిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మచ్చిక నర్సయ్యగౌడ్‌ల ఆధ్వరయంలో అధ్యక్షులుగా అప్పాల సుదర్శన్, ఉపాధ్యక్షులుగా మునిగాల సాయికృష్ణరెడ్డి, దండిగ రమేష్, దొంగల సురేష్, ప్రధాన కార్యదర్శిగా మంచోజు కళ్యాణరాముడు, కార్యదర్శులుగా వేల్పుల సురేష్, ఆకారపు చందర్, గాండ్లోజు భాస్కర్, దోనాల రవి, కోశాధికారిగా పెండ్యాల యాదగిరి, ప్రచారకార్యదర్శిగా మేడిద శ్రీనివాస్, దుగ్గిరాజు, ముఖ్య సలహాదారులు ఈసంపెల్లి కట్టయ్య, దార్ల చంద్రమయ్య, నాడెం ఇందిరమ్మ, కొమ్ము వీరస్వామి, గౌరవ అధ్యక్షులుగా బొల్ల స్వామి, పల్నాటి సాంబయ్య, రూపిక నర్సయ్య, కార్యవర్గ సభ్యులుగా మిట్టపల్లి అంజయ్య, యూత్ అధ్యక్షులుగా మడ్లపల్లి శ్రీనివాస్, మండల కుమారస్వామిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పలు గ్రామాలలో కళాయాత్ర కార్యక్రమం

చెన్నారావుపేట, నవంబర్ 24, ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలం పూర్తియిన సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సమాచార పౌర సంబంధాల శాఖ, సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని తిమ్మారాయణిపహాడ్ పాపయ్యపేట బోజర్వు గ్రామాలలో ప్రజాపాలన కళాయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ సాంస్కృతిక సారథి నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలనలో పల్లె పల్లెకు గడప గడపకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేరాయని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రబుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి రైతులు పంట పెట్టుబడికి తీసుకున్న రైతుల రుణాలు రెండు లక్షల లోపు రుణాల మాఫీ చేసిందని, రైతును రాజును చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తూ రైతులకు అండ దండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు యోచన, తాళ్ల సునీల్, పడిదం రాజేందర్, గాదెపాక బాబు, బరిగల రవీందర్, తాళ్లపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకనంద విగ్రహానికి ఆటంకాలు చేయడం తగదు

చెన్నారావుపేట, నవంబర్ 11, ప్రభాతవార్త

చెన్నారావుపేట బస్టాండ్ సెంటర్లో ఉన్న స్వామివివేకనందుడి విగ్రహానికి ఆటంకాలు కలిగించడం తగదని విశ్వహిందూ పరిషత్ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మల్యాల రవి అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయనతో పాటు డివిజన్ అధ్యక్షులు చొల్లేటి జగదీశ్వర్, కార్యదర్శి వేల్పుల శ్రీధర్ సహాయ కార్యదర్శి ముసుకు రాజేందర్‌లు ఆదివారం పరిశీలించారు. విగ్రహ ప్రాంగణ పరిసరాలను శుభ్రం చేసి పూలమాల వేసి నివాళ్లర్పించారు. విగ్రహాన్ని తొలగించాలని రైస్‌మిల్ యజమాని కొమురవెల్లి సాత్విక్‌గుప్తా చేస్తున్న ప్రయత్నాలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యావత్ ప్రపంచానికి ఆదర్శప్రాయుడైన స్వామి విగ్రహం చెన్నారావుపేటలో నెలకొల్పడం గర్వకారణమని అన్నారు. ప్రధాన



రహదారిపై రాకపోకలకు అంతరాయం కలగకుండా ఆర్టీసి బస్టాండు పక్కన ఉన్న విగ్రహాన్ని తొలగించాలనే ప్రయత్నం మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు వేములపల్లి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ చెవ్వ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు వరంగంగంటి సంతోష్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరి ననుమాస కర్ణాకర్, కార్యదర్శులు దొంతి సంతోష్, తాళ్లపల్లి రమేష్, ముఖ్య సలహాదారులు ఈగ సత్యనారాయణ, హంస సాంబయ్య, గొడిశాల మల్లయ్య, కాలె రాములు, వనపర్తి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**నెక్కొండ, నవంబర్ 24, ప్రభాతవార్త** మండలంలోని తోపనపల్లి, అలంకానిపేట గ్రామాలలో రెడ్లవాడ సొసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, రెడ్లవాడ సొసైటి చైర్మన్ జలగం సంపత్‌రావు, సొసైటి వైస్ చైర్మన్ సంపత్ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ మార్కెట్ డైరెక్టర్లు రావుల మైపాల్‌రెడ్డి, బొమ్మెరబోయిన రమేష్, కొత్తపెల్లి రత్నం, సొసైటి డైరెక్టర్లు కోరుకొండ యాకయ్య, మాదాసు సుధాకర్, మట్టె బాబు, సీవో జనార్ధన్ నాయకులు నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు కూసుమ చెన్నకేశవులు బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సముద్రాల కనకయ్య, అలంకానిపేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాంపల్లి శ్రావణ్, మాజీ సర్పంచ్ ప్రకాశం, ఫకీర్‌మియా, మైల వెంకన్న, ఆకుల ఉప్పయ్య, కోల నరేష్, తోపనపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు ఒర్రె సూరయ్య, చాగంటి నారాయణ, తిరుమల్, నాగిరెడ్డి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



## లింగాపురంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం




**చెన్నారావుపేట, నవంబర్ 11, ప్రభాతవార్త** కార్తీకమాసం పురస్కరించుకొని త్రైత సిద్ధాంతం ప్రభోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక వరంగల్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని లింగాపురం గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్తీక మాసంలో దీపాలు, వెలిగించడం- అందులోని జ్ఞానం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. సోమవారం ఆత్మ జ్ఞానం తెలుసుకోవడం మంచిదన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత అందిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ అధ్యక్షులు ఓంప్రకాష్, ఆచారి సభ్యులు సుధీర్, ధన్వంతరి, అంజమ్మ, వాసంతి, నవ్య, స్వరూప, రేఖ, కిరణ్‌రాజ్, విక్రమ్, కుమ్మరి రాజేశ్వర్, సదానందం, సురేష్, పొన్నాల లక్ష్మయ్య, కాగితాల సాంబయ్యచారిలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బీసీ నాయకుల పరామర్శ

నర్సంపేట, నవంబర్ 24, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన నాల్లం విజయ్‌కుమార్‌గౌడ్, రవి కిషన్‌గౌడ్ తండ్రి నాల్లం పుల్లయ్యగౌడ్ ప్రార్ధీవదేహానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సోల్తి సారయ్యగౌడ్ పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయనతో పాటు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నీలారపు నరేందర్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు గుండు రవిగౌడ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సాంబరాతి మల్లేషం, కౌన్సిలర్ వేముల సాంబయ్యగౌడ్, సోల్తి రాజ్‌కుమార్‌గౌడ్, సదానందంగౌడ్ పాల్గొన్నారు.

## సర్వేలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కుటుంబ సభ్యుల వివరాలు నమోదు..

*ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి*

జయశంకర్ భూపాలపల్లి మంజూరునగర్‌లో నివసిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వేలో వివరాలు నమోదు చేసుకున్నారు. సర్వే ప్రక్రియలో భాగంగా, ఎన్యూమరేటర్ ఆలూరి రమేష్ జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సర్వేలో తమ కుటుంబ సమగ్ర సమాచారం అందించి సర్వే నిర్వహణకు సహకరించారని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించే సేవలు మరింత సమర్ధవంతంగా అందించడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో సర్వే ప్రక్రియ దాదాపు పూర్తి కావొచ్చిందని ఆయన పేర్కొన్నారు. సర్వేలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ ఆయన అభినందించారు.



## నీటి సమస్య ఒకచోట... బోరు మరోచోట...

### మాకు సంబంధం లేదంటున్న అధికారులు..

### నీటి సమస్య తీర్చాలంటున్న ఎస్టి కాలనీవాసులు

### కారోబార్ ఇంటిముందే నూతన బోరు...

*భూపాలపల్లి ( గణపురం) నవంబర్ 24 ప్రభాతవార్త*

మండలంలోని నగరంపల్లి గ్రామంలో కొద్ది రోజుల నుండి ఎస్టీ కాలనీలో నీటి సమస్య తలెత్తుతోంది.. ఈ నీటి సమస్యపై గ్రామంలోని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నిధుల కింద బోరును మంజూరు చేశారు. గత పది రోజులు క్రితం మంజూరైనటువంటి బోరును నీటి సమస్య ఉన్నటువంటి ఎస్టీ కాలనీ నాయకపు వీధిలో వేయకుండా అధికారులతో సంబంధం లేకుండా గ్రామంలోని కారోబార్, కొంతమంది మాజీ ప్రతి ప్రతినిధులు నీటి సమస్య లేని చోట బోరు వేసి ఎమ్మెల్యే నిధులను దుర్వినియోగం చేశారు. అవసరం ఉన్నచోట బోరు వేయకుండా అవసరం లేని చోట బోరు వేసి ప్రజా ధనం కొంతమంది ప్రజాప్రతినిధులు దుర్వినియోగం చేస్తున్నారని ఎస్టీ కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బోర్ వేసిన సమీపంలో మిషన్ భగీరథ ద్వారా నల్ల కలెక్షన్ ఇచ్చుకునే ఏర్పాటు ఉన్నప్పటికీ పాత ..బోరుకు సుమారు 10 మీటర్ల దూరంలోనే మరో కొత్త బోరు వేయడం ఏంటని అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇట్టి విషయంపై నగరంపల్లి స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో, నగరంపల్లి పంచాయతీ కార్యదర్శులు వివరణ కోరగా బోరు సంబంధించిన విషయం మా దృష్టికి రాలేదని గ్రామస్తులే వారికి నచ్చిన చోట వేసుకున్నారని సమాచారం అందించారు. గ్రామంలోని ప్రజాప్రతినిధులు సమస్యలు ఉన్నచోట బోరు ఏర్పాటు చేయకుండా వారి ఇంటి సమీపంలో బోరు వేసుకొని గ్రామస్తుల సమస్యలను తీర్చకుండా చేస్తున్నారని దీనిపై అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా గ్రామంలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని నగరంపల్లి గ్రామస్తులు కోరారు.





## నూతన కార్యవర్గం ఎన్నిక

*భూపాలపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త*

భూపాలపల్లి,ములుగు జిల్లా సర్కిల్ టీజీ ఎన్పీడీసీఎల్ హైర్ వెహికిల్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది. జిల్లా అధ్యక్షులుగా కంచు నరేష్, ఉపాధ్యక్షులు దేవుళ్ల సందీప్ , కోశాధికారిగా కంచ సంతోష్, సహాయకార్యదర్శిగా లావుడ్యా వెంకటేశ్వర్లు , కార్యదర్శిగా ఆర్ల వంశీ, సలహాదారులుగా సింగారపు సంపత్ , బానోత్ వేణు, బుర్ర సతీష్, ఎరుకుల ప్రశాంత్ కార్యవర్గ సభ్యులుగా శేషాల ప్రశాంత్ , నాంపల్లి రాజు, పెసరి రంజిత్ , జాడి ప్రేమ్ సాగర్, మల్యాల రాజేష్, వీరగంటి సావిత్, రచ్చ రాజు, ఎన్నుకోవడం జరిగింది



## బిజెపి సభ్యత్వ నమోదులో కరీంనగర్ టాప్

## కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

*కరీంనగర్,ప్రభాత వార్త:*

భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదులో కరీంనగర్ జిల్లా అగ్రభాగాన నిలిచిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సభ్యత్వ నమోదులో కరీంనగర్ జిల్లా అగ్రభాగాన నిలిచిన సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ఆదివారం కరీంనగర్ జిల్లా ఎంపి కార్యాలయంలో జిల్లా పార్టీ కార్యకర్తలను ప్రత్యేకంగా ఆయన అభినందించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా నాయకులు బండి సంజయ్ ను కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడి చేతుల మీదుగా బండి సంజయ్ క్రియాశీల సభ్యత్వాన్ని తీసుకున్నారు. బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు వివరాలను అడిగి బండి సంజయ్ తెలుసుకున్నారు..సభ్యత్వ నమోదులో కరీంనగర్ జిల్లా అగ్రభాగాన నిలవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ నాయకత్వం విధించిన లక్ష్యాన్ని మించి సభ్యులను నమోదు చేసిందన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా 37 లక్షల 67 వేల సభ్యత్వాన్ని నమోదు చేయించాలని లక్ష్యం విధించగా, నేటి వరకు దాదాపు 30 లక్షల సభ్యత్వం నమోదు చేశారు. అనుకున్న లక్ష్యంలో 75 శాతానికి చేరుకోవడం జరిగిందన్నారు.. జిల్లాల వారీగా చూస్తే కరీంనగర్ జిల్లా అగ్రభాగాన నిలిచిందన్నారు..ఒక్క కరీంనగర్ జిల్లాలోనే 2 లక్షలకుపైగా సభ్యత్వాన్ని నమోదు చేయడం విశేషమన్నారు.. సభ్యత్వ నమోదులో భూపాలపల్లి, ములుగు జిల్లాలు అట్టడుగున ఉన్నాయన్నారు..ఆయా జిల్లాల్లో 20 వేలలోపే సభ్యత్వం నమోదైందన్నారు. అసెంబ్లీ వారీగా చూస్తే కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి 61 వేల మంది సభ్యులను చేర్పించాలని లక్ష్యం విధించగా, 70 వేలకుపైగా సభ్యులను నమోదు చేయించడం విశేషమన్నారు పార్లమెంట్ నియోజకవర్గం వారీగా పరిశీలిస్తే...ఇచ్చిన టార్గెట్ ను అధిగమించిన పార్లమెంట్ నియోజకవర్గాల్లో కరీంనగర్ అగ్రభాగాన నిలిచిందన్నారు. ఇప్పటి వరకు దాదాపు 3 లక్షలకుపైగా సభ్యత్వాన్ని నమోదు చేశారని తెలిపారు.. కరీంనగర్, హుస్నాబాద్, హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో విధించిన లక్ష్యాన్ని మించి సభ్యత్వాన్ని నమోదు చేయడం జరిగిందన్నారు.. కార్యకర్తలకు హ్యాట్సాఫ్ చెబుతున్నా,వాళ్ల క్రుషి ఫలితంగానే సభ్యత్వ నమోదులో నెంబర్ వన్ గా నిలిచామన్నారు. పార్లమెంట్ నియోజకవర్గంలోని కార్యకర్తలందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు.

# జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి,భూపాలపల్లి రూరల్,మల్హార్‌రావు,రేగొండ

## వర్ష జ్యువెలరీ షాప్ ను ప్రారంభించిన బండి సంజయ్

*కరీంనగర్ టౌన్,ప్రభాత వార్త:*

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ,ఆదివారం



కరీంనగర్ లోని క్లాక్ టవర్ వద్ద వర్ష జ్యువెలరీ షాప్ ను ప్రారంభించారు. మాజీమంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ సునీల్ రావు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అంతకుముందు బండి సంజయ్ కరీంనగర్ డీ మార్ట్ సమీపంలో న్యూ రామేశ్వర్థ్ హోటల్ ను ప్రారంభించారు. అక్కడి నుండి నైవేద్యం హోటల్ కు వెళ్లి కార్యకర్తలతో కలిసి అల్పాహారం చేశారు.

## ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షునిగా కనకం కర్ణాకర్

*శంకరపట్నం ప్రభాతవా ర్త*

మండలంలోని ముత్తారం గ్రామంలో ఆదివారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన గ్రామ శాఖ అధ్యక్షునిగా కనకం కర్ణాకర్ ను



ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం శంకరపట్నం మండల అధ్యక్షుడు ఎల్కపెల్లి సుధీర్ తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల అధ్యక్షుడు జిల్లా అధ్యక్షులు నన్ను ఎన్నుకున్నందుకు వారి కృతజ్ఞతలు తెలుపుతూ అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల మహేందర్ ఆదేశాల మేరకు కమిటీని నియమించినట్లు సుధీర్ తెలిపారు. ఉపాధ్యక్షులు కనకం ఆదిత్య, షేక్ ఫారూఖ్, ప్రధాన కార్యదర్శి కనకం విజయ్, కోశాధికారి కనకం ప్రదీప్, సహాయ కార్యదర్శి కనకం మహేష్ నిలవేణి ఆదిత్య, కార్యవర్గ సభ్యులు మనీష్ అజయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి కనకం మహేష్, కార్యవర్గ సభ్యులు ఎల్కపల్లి కళ్యాణ్ , గ్రామ యువత పాల్గొన్నారు.

## భవన నిర్మాణ గ్రామ శాఖ అధ్యక్షుడు రమేష్ ఎన్నిక

*శంకరపట్నం ప్రభాతవార్త ;*

మండలంలోని ముత్తారం గ్రామంలో రవణ నిర్మాణ కార్మిక సంగం అధ్యక్షుడిగా నూనె రమేష్ ను ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య సమక్షంలో ఈ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడారు భవన నిర్మాణ కార్మిక సంఘం నూతనంగా ఏర్పడ్డ అధ్యక్ష కార్యదర్శులకు కార్యవర్గానికి మరియు సభ్యులకు అభినందనలు తెలుపుతూ కార్మికులు అందరూ కలిసికట్టుగా ఉండి సంఘాన్ని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సంఘంలో సమస్యలు పరిష్కరించడానికి అందరు కార్మికులు కట్టుబడి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా నూనె రమేష్ కార్యదర్శిగా రేగుల కుమార్ కోశాధికారిగా పల్లె రమేష్ మరియు కార్యవర్గ సభ్యులు సభ్యులు ఆళ్ల ధనంజయ పొన్నాల లక్ష్మణ్ మంద చంద్రమోళి బండారి భాస్కర్ కొలిపాక రాయలింగు నూనె ఐలయ్య నూనె సదయ్య లేగల రాజయ్య చంద్రయ్య బండి చంద్రయ్య కొలిపాక శంకర్ సుద్దాల చంద్రయ్య నూనె సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# ఐఎఫ్‌టియు నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలి

మహబూబాబాద్ టౌన్,నవంబర్24,ప్రభాతవార్త:



కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 26న జిల్లాకేంద్రంలో చేపట్టిన నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పర్వత కోటేష్, లింగన్నలు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక బట్టు అంజయ్య స్మారక భవన్‌లో సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధాన మోడి ఉపాధి భద్రత అంటూ ప్రగల్భాలు పలికి దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పోరేట్లకు కట్టబెడుతున్నాడని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనాన్ని అమలు చేయకపోవడం దుర్మార్గం అన్నారు. దేశ సంపదలో 40శాతం కేవలం పదిమంది చేతుల్లోనే కేంద్రీకృతమై ఉందని ఆరోపించారు. కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన నల్ల చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. కార్మికవర్గం ఐక్యంగా ఉండి మోడి కుట్రలను తిప్పి కొట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.డి జబ్బార్, తెలబోయిన లక్ష్మయ్య, నిజాముద్దీన్, కృష్ణ, ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## న్యాయశాఖ ఉద్యోగ సంఘం ఎన్నికలు

మహబూబాబాద్ టౌన్,నవంబర్24,ప్రభాతవార్త:



జిల్లా కోర్టు ఆవరణలో ఆదివారం న్యాయశాఖ ఉద్యోగసంఘం ఎన్నికలు జరిగాయి. సంఘం అధ్యక్షునిగా బెంచ్‌క్లర్క్‌గా విధులు నిర్వహిస్తున్న పొలెపల్లి శ్రీను విజయం సాదించారు. జనరల్ సెక్రటరీగా కుడితి వెంకటరెడ్డి విజయం సాదించారు. మిగిలిన స్థానాలకు అభ్యర్ధులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేట్ ప్రసిడెంట్‌గా అహ్మద్ ఖాన్, వైస్ ప్రసిడెంట్లుగా స్వరూపరాణి, శివకుమార్, నిరీక్షణ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పూస శ్రీనివాస్, ట్రెజరర్‌గా వీరునాయక్, జాయింట్ సెక్రటరీలుగా వీరలక్ష్మి, రుచిత, ఝాన్సీ, స్పోర్ట్స్ సెక్రటరీగా స్వాతిలు ఎన్నికయ్యారు. జిల్లాకోర్టు పరిపాలన అధికారి క్రాంతికుమార్, సూపరింటెండెంట్ అమరేందర్‌లు ఎన్నికల సంఘం అధికారులుగా వ్యవహరించారు. నూతన అధ్యక్షుడు పొలెపల్లి శ్రీను మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల్లో ఉన్న సమస్యలను న్యాయాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషిచేస్తానన్నారు.

## నేడే మానుకోటలో బిఆర్ఎస్ మహాధర్నా

మహబూబాబాద్,నవంబర్24,ప్రభాతవార్త:



రాష్ట్ర మాజీ మంత్రి కేటీఆర్ మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఎదుట నేడు ధర్నా చేపట్టనున్నట్లు బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు తెలిపారు. ఆదివారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తుందని దుయ్యబట్టారు. లగుచర్ల ఘటనలో జైల్లో ఉన్న గిరిజనులను వెంటనే విడుదల చేయాలని వారిపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య బద్ధంగా ధర్నా ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ పాలకులు అడ్డుతగులడం సిగ్గుమాలిన చర్య అన్నారు. గత ప్రభుత్వ హయంలో ప్రభుత్వ స్థలాల్లోనే ఆసపత్రులను, మెడికల్ కళాశాలలను నిర్మించామని అన్నారు. పోలీసులను స్వేచ్ఛగా విదులు నిర్వహించుకునేలా చేయాలన్నారు. హైకోర్టు అనుమతితో ధర్నా విజయవంతంగా జరుగుతుందని అన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు మహాధర్నా సభాస్థలిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్మ సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాస వనమహోత్సవం

బయ్యారం,నవంబర్24,ప్రభాతవార్త:

కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కమ్మ ఫంక్షన్ హాల్లో కార్తీకమాస వనమహోత్సవాన్ని యార్లగడ్డ శేషగిరిరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా సంఘంలోని కుటుంబాల స్థితిగతులు, యోగక్షేమాలు తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందన్నారు. మహిళలు కార్తీకమాసాన్ని పురస్కరించుకొని ప్రకృతి దేవతలను పూజించారు.

## రక్తదానం ప్రాణదానం

**-25వ సారి రక్తదానం చేసిన బయ్యారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు**

**-రక్తదానంలో సెంచరీ చేస్తానంటున్న**

**-సంకపల్లి సుమన్‌రెడ్డి**


బయ్యారం,నవంబర్24,ప్రభాతవార్త:



ఆపదలో ఉన్న సమయాల్లో మనిషికి రక్తాన్ని ఇవ్వాల్సి ఉంటుందని అలాంటి సమయంలో కొందరు వ్యక్తులు రక్తదానం చేయడానికి ఆలోచిస్తూ ఉంటారు. సమయానికి రక్తం అందక అనేక మంది మృత్యువాత పడుతున్నారు. రక్తం ఇస్తే తమకు ఏమైనా అవుతుందోనని కొందరు భయాందోళనలో ఉంటారు అవేవి లేకుండా బయ్యారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సుమన్‌రెడ్డి తన 40ఏళ్ల జీవితంలో ఏకంగా 25సార్లు రక్తదానం చేసి ప్రజల మన్ననలు పొందారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని రక్తదానంలో తాను ఎల్లప్పుడు ముందుంటాడు. అత్యవసర సమయంలో ఇచ్చిన ప్రతి రక్తపు బొట్టు ఒక నిండు ప్రాణాన్ని బ్రతికిస్తుందని వేమిశెట్టి నరేష్ నాలో స్ఫూర్తిని నింపాడని అప్పటి నుండి ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేస్తున్నట్లు సుమన్‌రెడ్డి తెలిపారు. అత్యవసర సమయంలో రక్తం ఎంతో అవసరం ఉంటుందని రక్తదానం చేయడానికి అందరు ముందుకు రావాలని ఆయన కోరారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో ఉమా అనే గర్భవతి పెషెంట్‌కు ఓ నెగిటివ్ బ్లడ్ అత్యవసరమైతే ఇవ్వడం జరిగిందన్నారు. ఇదే రీతిలో మరో 75సార్లు రక్తదానం చేసి సెంచరీ కొడుతానని ఆనందంతో తెలిపారు. రక్తం అవసరం ఉన్న వారు తనను సంప్రదించాలని తెలిపారు.

## సంపాదిత సెలవులు మంజూరు చేయాలి


మహబూబాబాద్ రూరల్,నవంబర్24,ప్రభాతవార్త:



గత వేసవి సెలవుల్లో జరిగిన పార్లమెంట్-2024ఎన్నికల్లో విదులు నిర్వహించిన ఉపాధ్యాయులకు, అలాగే పదోవ తరగతి సప్లమెంటరీ పరీక్షల్లో విదులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సాంపాదిత సెలవులు మంజూరు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని కోరారు. ఈ మేరకు ఆదివారం సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన వెంట రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కనకయ్య, మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు భూక్య రామోజినాయాక్, కాపరబోయిన సుజాతలు ఉన్నారు.

## ఎస్సై సతీష్‌ను సత్కరించిన కాంగ్రెస్ నాయకులు

మరిపెడ,నవంబర్24,ప్రభాతవార్త:



విది నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా ప్రశంస పత్రంతో పాటు రివార్డు అందుకున్న మరిపెడ ఎస్సై సతీష్‌కుమార్‌ను ఆదివారం కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలందించి మరెన్నో అవార్డులు, రివార్డులు పొందాలని వారు ఆకాంక్షించారు. మరిపెడ ప్రజలకు ఎస్సై సేవలు ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎస్.కె తాజుద్దీన్, నాయకులు అఫ్జల్, సయ్యద్ సర్వర్, అప్సర్, రవి, లింగయ్య, రమేష్‌నాయక్, రవి, శ్రీను, రహీం, పరుశరాములు, పాషా, లింగన్న, ఖాజాపాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్యవైశ్యుల ఆత్మీయ కార్తిక వనభోజనాలు

గార్ల, నవంబర్24 ప్రభాతవార్త:



ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఆర్యవైశ్యులు ప్రతి యేటా లాగానే కార్తికమాసాన్ని పురస్కరించుకొని ఆదివారం మర్రిగూడెం సమీపంలోని శ్రీభూదేవి శ్రీదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ఆర్యవైశ్య కుటుంబాలు చిన్నపెద్దా ఆత్మీయంగా కలుసుకొని ఆత్మీయంగా సహపంక్తి భోజనాలు చేసి ఘనంగా నిర్వహించారు. తొలుత సంఘం సభ్యులు కుటుంబ సభ్యులతో కలిసి ఉసిరిచెట్టుకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. స్వామివారి ఆలయ కళ్యాణ మండపంలో 11జంటలు పీటల మీదకూర్చొగా ఆలయ అర్చకులు రామాయణం రామాచార్యులు స్వామి శ్రీసత్యనారాయణ స్వామికి భక్తిశ్రద్ధలతో వ్రతం నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతు వ్యాపారం, ఉద్యోగం రిత్య ఉరుకుల పరుగులతో జీవితాలు ప్రస్తుతం గడుపుతున్నారని, యేడాదికి ఒక్కరోజైనా అన్నికుటుంబాలు కలిసి ఇష్టసహపంక్తి భోజనం చేయాలనే సదుద్దేశ్యంతో గత28 సంవత్సరాలుగా ప్రతియేటా కార్తిక మాసంలో సంఘం ఆధ్వర్యంలో కార్తికవన భోజనాలు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఇందులో భాగంగా స్వామివారి ఆలయ ఆవరణలో అందరం ఆత్మీయంగా కలుసుకొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం, తదుపరి శ్రీసత్యనారాయణ స్వామికి వ్రతం నిర్వహించి ప్రసాదాలు స్వీకరించడం జరిగిందని పెర్కొన్నారు. అన్నికుటుంబాలు ఆత్మీయంగా పలకరించుకొని మంచిచెడులు బాధలు, సంతోషాలను పంచుకొని సంబురాలు చేశారు. అనంతరం సహపంక్తి భోజనాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో పుల్లఖండం వేణుమాధవ్ కవిత దంపతులు, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు, విద్యాసాగర్ పార్వతి దంపతులు, భాస్కర్ కళావతి, పులిమాటి జయ రమేష్, భోనగిరి శ్రీనివాస్ లక్ష్మీ, కొదుమూరి రాకేష్, శ్రావణి, సుదర్శనం,కర్లపాటి వెంకన్న, పుల్లఖండం రమేష్‌బాబు, కనకశేఖరం, రాంబాబు, జితేందర్, పెద్దలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల అభ్యున్నతికి ఊకే అబ్బయ్య చేసిన కృషి మరువలేనిది

గార్ల, నవంబర్24 ప్రభాతవార్త:



బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి, నియోజకవర్గం అభివృద్ధికి ఇల్లందు మాజీ శాసనసభ్యులు ఊకే అబ్బయ్య చేసిన కృషి మరువ లేనిదని మాజీ వైస్‌ఎంపిపి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్ అన్నారు. అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతు మరణించిన ఊకే అబ్బయ్య(70) భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి శ్రద్దాంజలి ఘటించి ఘనంగా నివాళ్ళు అర్పించారు. కుటుంబసభ్యులను కలిసి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు 1983లో తొలుత సిపిఐ అభ్యర్థిగా బూర్గంపాడు నుండి, 1994లో ఇల్లందు నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారని తదుపరి తెలుగుదేశం పార్టీ నుండి మూడు పర్యాయాలు విజయం సాధించారన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన ఒక సాధారణ వ్యక్తిగా నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని పెర్కొన్నారు. అంతేకాకుండా మండల అభివృద్దికి ప్రత్యేక శ్రద్ధవహించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మండల అభివృద్దికి కూడ తనవంతు కృషి చేశారన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, మాగం లోకేష్, రాగంరమేష్, భట్టువీరన్న, దార్ల నగేష్, రాగం కృష్ణయ్య, భూక్య నగేష్, ఉపేందర్, మాజీ కెయిదు యాకూబ్‌మియా, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓకు ప్రజాసమస్యలు పట్టవా..?

నర్సింహులపేట,నవంబర్ 24, ప్రభాతవార్త

స్థానిక ఎంపిడిఓ మండలంలోని ప్రజల ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని,వివిధ గ్రామాల నుండి ప్రజలు తమతమ సమస్యలు పరిష్కరించుకోవడానికి ఎంపిడిఓ కార్యాలయానికి వస్తే ఎంపిడిఓ అందుబాటులో ఉండకపోవడంతో మండలం మారుమూల నుండి వచ్చిన ప్రజలు అనేక ఇబ్బందులకు గురౌతున్నారని కెవిపిఎస్ మండల అద్యక్ష,కార్యదర్శులు కురంది సురేష్,మందుల యాకుబ్ ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...ఆకాల వర్షంతో గ్రామాలన్నీ అస్తవ్యస్తంగా పారిశుద్ధ్యంతో మునిగి తేలుతున్నాయన్నారు. గ్రామాల్లో పనిచేసె అదికారులపై ఎంపిడిఓ పర్యవేక్షణ లేకపోవడంతో గ్రామాల్లో సమస్యలు నెలకొంటు న్నాయన్నారు.ప్రజా సమస్యలు



పట్టించుకుని ఎంపిడిఓపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బిజెపి మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రతిఘటించాలి

గార్ల, నవంబర్24 ప్రభాతవార్త:



మతోన్మాద బిజెపి కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ప్రతిఘటించాల్సిన సమయం ఆసన్నమైందని అఖిల భారత రైతుకూలి సంఘం రాష్ట్రఅద్యక్షులు మామిడాల భిక్షపతి, ఐఎఫ్‌టియు రాష్ట్ర అద్యక్షురాలు జి. అనురాధ,లు సూచించారు. మండల పరిధిలోని మద్దివంచ గ్రామంలో అమరవీరుల స్థూపాల ఆవిష్కరణ కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని జిల్లా, మండల నాయకులతో కలిసి ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతు ఆర్ఎస్ఎస్ హిందురాజ్య స్థాపన లక్ష్యాన్ని సాధజంచడానికి బిజెపి పూనుకుంటుందని, పార్లమెంటరి ప్రజాస్వామ్యాన్ని సైతం కాలరాస్తు ఉన్మాద రాజకీయాలను పెంచి పోషిస్తుందని విమర్శించారు. కార్పోరేట్ శక్తులు అదాని, అంబానిలకు దేశంలోని ప్రభుత్వ రంగసంస్థల అన్నింటిని అప్పన్నంగా ధారాదత్తం చేస్తుందని ఆరోపించారు. పార్లమెంటరి రాజకీయాలు ద్వారా దేశప్రజల విముక్తి సాధ్యంకాదని, పోరాట రాజకీయాలే పీడిత ప్రజల విముక్తికి మార్గమని అన్నారు. మద్దివంచ గ్రామలంఓ అమరుడైన గౌనివీరయ్య నాయకత్వాన ప్రత్యామ్నాయ విప్లవ రాజకీయ పోరాటాలు ఆయన హత్యకుగురై 40సంవత్సరాలు గడిచినా ఆ వారసత్వం ఇంకా కొనసాగుతుందన్నారు. అమరులందరికి విప్లవ జోహార్లు అర్పించారు. దోపిడి వ్యవస్థ మార్పుకోసం అమరులు చేసిన త్యాగాలను బావితరాలు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. గ్రామకార్యదర్శి గౌని భద్రయ్య అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, ఏరియా నాయకులు మోకాళ్ళ మురళికృష్ణ, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాద్యక్షులు జె. సీతారామయ్య, ఏఐకెఎంఎస్ రాష్ట్ర ఉపాద్యక్షులు జడ సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి గుగులోత్ సక్రు, అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం, పివైఎల్ రాష్ట్ర అద్యక్షులు మోకాళ్ళ రమేష్, పిడిఎస్‌యు రాష్ట్ర అద్యక్షులు బోనగిరి మధు, పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకులు ఊకే పద్మ, జడ ఐలమ్మ, సోసైటి డైరక్టర్ నాదెండ్ల శ్రీనివాస్, ఏఐకెంఎస్ మండల కార్యదర్శి పాక వెంకన్న, మాజీ సర్పంచ్ కుషిని బాబురావు, తదితరులు పాల్గొని ప్రసంగించారు. ప్రజాసంఘాల నాయకులు తుడం వీరభద్రం, రామగిరి భిక్షం, నేతగాని రాకేష్, ఏపూరి వీరభద్రం, మాదారపు నాగరాజు, తారాచంద్, మునగాల మహేష్, గజ్జి లింగన్న, తదితరులున్నారు.

## మహాసుదర్శన హోమం,శాంతి కళ్యాణం

ఇనుగుర్తి,నవంబర్ 24, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని లక్ష్మీనర్సింహాస్వామి దేవాలయంలో కార్తీకమాస పర్వధినంను పురస్కరించుకుని ఒడ్డిరాజు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆలయంలో ఆదివారం మహాసుదర్శన హోమం,శాంతి కళ్యాణంను ఆలయ ఆర్చకులు కృష్ణమార్యులు నిర్వహించారు.అనంతరం మహా అన్నధాన వితరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పండితులు బదిరినాద్,పట్టాభి, ఒడ్డిరాజు సోదరులు కిషన్,శశిరేఖ దంపతులు,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్ధిక సహాయం

ఇనుగుర్తి,నవంబర్ 24, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన ఒరుగంటి సూరయ్య గత కొద్దిరోజుల క్రితం వేములవాడ కిరాయికి వెళ్ళి పార్కింగ్ చేసిన స్వంత కార్లోనే గుండెపోటుకు గురై ఆకాల మృతిచెందిన విషయం తెలుసుకున్న కేసముద్రం మండల టాక్సి డ్రైవర్సు,ఓనర్సు అసోసియేషన్ ఆధ్వర్యంలో మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించిన అనంతరం కుటుంబానికి రూ.31,500లను ఆర్ధిక సహాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చిలుముల మహేష్,ఉపాద్యక్షులు పింగిళి సంతోష్,నాగోల్ మిరా,నర్సయ్య,చిరుత వెంకటేశ్వర్లు,మదు,నాగుల్‌పాష. గణేష్,అనిల్, రాజేష్,సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమత్తుపనులు ప్రారంభం

చిన్నగూడూరు,నవంబర్24,ప్రభాతవార్త

గత రెండు నెలల క్రితం కురిసిన అకాల వర్షాలకు చెరువులు, రోడ్లు తెగిపోవడంతో ఒక ప్రాతం నుండి మరో ప్రాంతానికి రాకపోకలు బంద్ కావడంతో రైతులు, ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా మండలంలోని జయ్యారం గ్రామంలో చెరువుకట్ట తెగిపోవడంతో ప్రధాన రహదారి మార్గం మూతపడగా విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆ సమయంలో సెప్టెంబర్ 13న 'వార్త దినపత్రిక'లో ప్రచురించిన ప్రమాదపు అంచున ప్రయాణంలో విద్యార్థుల ఇబ్బందులను తెలిజేయడం జరిగింది. ఎట్టకేలకు స్పందించిన ఇరిగేషన్ అధికారులు చెరువుకట్ట మరామత్తు పనులు ప్రారంభించారు.



# తొర్రూరు వార్త

## మెసెంజర్ కమిటీ జిల్లా అధ్యక్షులుగా యాకయ్య

నెల్లికుదురు,నవంబర్ 24, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర మండల విద్యావనరుల కేంద్రం మెసెంజర్‌ల కమిటీ జిల్లా అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన రత్నపురం యాకయ్యను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు అసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు బిక్షపతి ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా ఎంపికైన యాకయ్య మాట్లాడుతూ...తనను జిల్లా అధ్యక్షులుగా నియామకం చేయడంతో బాద్యత మరింత పెరిగిందని,మండల విద్యావనరుల కేంద్రం మెసెంజర్‌ల సమస్యల పరిష్కారానికి తమవంతు కర్తవ్యంగా ఆహార్నిషలు కృషి చేస్తామన్నారు.తమను జిల్లా అధ్యక్షునిగా నియామకం చేయడానికి కృషిచేసిన రాష్ట్ర అద్యక్షులతోపాటు కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థుల వసతిగృహాల సందర్శన

నెల్లికుదురు,నవంబర్ 24, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఆద్వైత్‌కుమార్ సింగ్ ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్,కస్తూర్భాగాంధీ బాలికల పాఠశాల,షెడ్యుల్ కులాల బాలుర వసతి గృహాలను మండల ప్రత్యేక అధికారి మరియన్న, తహశీల్దార్ రాజు,ఎంపిడిఓ బాలరాజ్‌లు సందర్శించి వసతిగృహాల్లో విద్యార్థులకు అందుతున్న వసతులను,విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.పాఠశాలల్లోని వంటశాలలు,మరుగుదొడ్లు,స్టోర్ రూంలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కస్తూర్భాపాఠశాల ప్రిన్సిపాల్ సుమలత,మోడల్‌స్కూల్ టీచర్లు లక్ష్మన్ వార్డెన్లు అనిత,నరేష్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బిఆర్ఎస్ అండ

నర్సింహులపేట,నవంబర్ 24, ప్రభాతవార్త



నిరుపేద కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని అపార్టీ మండల యూత్ ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీశైలం అన్నారు.ఆదివారం మండలంలోని పడమటిగూడెం గ్రామానికి చెందిన బాధ వెంకన్న గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై మృతి చెందటంతో వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్ధిక సహాయంతోపాటు 25కేజిల బియ్యంను అందచేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అద్యక్షులు చిమ్ముల వెంకట్‌రెడ్డి,నాయకులు వేదయ్య, లింగయ్య,వెంకట్‌రెడ్డి,యాకయ్య,యుగేందర్,అఫ్జల్,రహిమాన్,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## 26న మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ల జాబితా సమీక్ష

గార్ల, నవంబర్24 ప్రభాతవార్త:

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల26న గ్రామపంచాయితీ సప్లమెంటరి ఓటర్ల జాబితాపై మండల రాజకీయ నాయకులతో సమీక్ష నిర్వహించబడునని ఎంపిడిఓ మంగమ్మ ఒక పత్రికా ప్రకటనలో పెర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 26న మంగళవారం ఉదయం 11గంటలకు ఎంపిడిఓ అద్యక్షతన మండల పరిషత్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో గ్రామపంచాయితీ సప్లమెంటరి ఓటర్ల జాబితపై సమీక్ష సమావేశం నిర్వహించబడునని మండలంలోని అన్ని రాజకీయ పార్టిల ప్రతినిధులు సకాలంలో విధిగా హజరై విజయవంతం చేయాలని ఆమే కోరారు.

## 26 నాటి ధర్నాను జయప్రదం చేయాలి

*కేసముద్రం, నవంబర్ 24, ప్రభాతవార్త*

రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని, కార్మిక చట్టాలను కాపాడాలని ఈనెల 26న దేశ వ్యాప్తంగా తలపెడుతున్న ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కూడా నిర్వహించనున్న నిరసన ధర్నాను జయప్రదం చేయాలని వామపక్ష రైతు, కార్మిక సంఘాల నాయకులు కోరారు. కేసముద్రంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులకు ఉరితాళ్లు బిగించే విధంగా, రైతులను కూలీలుగా మార్చే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తయారు చేసిన నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా రైతులు చేపట్టిన ఆందోళనకు దిగొచ్చిన ప్రభుత్వం వాటిని రద్దు చేస్తామని మాట ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు అది జరగలేదన్నారు. అదేవిధంగా అనేక సంవత్సరాలు కార్మికులు పోరాడి



సాధించుకున్న కార్మిక చట్టాలను సంస్కరణల పేరుతో నాలుగు కోడ్స్‌గా విభజించి బహుళజాతి కంపెనీలకు అనుకూలంగా ఉండే విధంగా తయారు చేసారని ఆరోపించారు. దీని వల్ల కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్నారని ఆరోపించారు. కేంద్రం ప్రభుత్వ ఈ విధానాలకు నిరసనగా జరిగే ధర్నాకు పెద్దెత్తున తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో మేక వీరన్న, ఆవుల కట్టయ్య, రేషపల్లి నవీన్, చొప్పరి శేఖర్, కంచ వెంకన్న, శివారపు శ్రీధర్, భాస్కర్‌రెడ్డి, వెంకన్న, జలంధర్, భాస్కర్, జాయరాజ్, నాగేశ్వర్‌రావు, ఎల్లయ్య, వెంకనన, మంగిలాల్, లక్ష్మీనర్సయ్య, శ్రీను తదితరులుపాల్గొన్నారు.

## మానవత్వంతో యాచకునికి సాయం

*కేసముద్రం, నవంబర్ 24, ప్రభాతవార్త*

దయనీయ స్థితిలో ఉన్న యాచకుడికి స్థానిక గిరిజన బాలికల గురుకుల కళాశాల చైర్మన్ బొట్టు రమేష్ తన వంతు సాయమందించి మానవత్వంచాటుకున్నాడు. పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద యాచకుడు కప్పుకోవడానికి దుప్పటి కూడా లేకుండా చలికి వణికిపోతు గడుపుతున్న పరిస్థితిని గమనించిన రమేష్ ఆదివారం ఆ యాచకుడికి కొత్త దుప్పట్లను అందజేసాడు. అంతేకాకుండా ప్రతినిత్యం ఉదయం పూట అతడు బ్రతికున్నంతకాలం అతనికి అల్పాహారం అందజేస్తానని రమేష్ వెల్లడించాడు. దిక్కుమొక్కులేని యాచకుడికి తన వంతు సాయమందించి మానవత్వాన్ని చాటుకున్న రమేష్‌ను మార్కెట్ డైరెక్టర్ అయూబ్‌ఖాన్‌తో పాటు స్థానికులు పలువురు అభినందించారు.



# ఉచిత వైద్య మెగా శిబిరానికి అనుహ్య స్పందన

### వైద్య శిబిరాలు పేదలకు ఉపయోగపడాలి.. ఒడితల ప్రణవ్..

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ గ్రామపంచాయితీలో ఆదివారం రెనా హస్పిటల్ బిగ్ టివి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ప్రజా వైద్య శిబిరానికి అనుహ్య స్పందన లభించింది. ఈ వైద్య శిబిరాన్ని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ప్రారంభించి, బిపి, షుగర్ లాంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్బంగా ప్రణవ్ మాట్లాడుతూ కార్పొరేట్ వైద్య సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు వైద్య సేవలు అందే విధంగా విరివిరిగా శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రజలను ముందస్తుగా జాగృతం చేయాలని ఒడితల ప్రణవ్ సూచించారు. రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల కోసం ఉచిత వైద్యం మరింత ప్రజలకు చేరువ చేయాలని ముందుకు సాగుతున్నదని ఆయన అన్నారు. చెల్పూర్ గ్రామంలో ఇంత పెద్ద మొత్తంలో తరలివచ్చిన పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. సమాజంలో మంచిని, మానవీయ కోణంలో చూడడం ముఖ్యమని, లాభార్జన లేకుండా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం గొప్ప సంకల్పం అన్నారు. రాష్ట్ర పిసిసి సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు దేశిని కోటి మాట్లాడుతూ కార్పొరేట్ వైద్యసంస్థలు మారుమూల గ్రామీణ ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, ప్రజల్లో విశ్వాసం పొందాలని, వారికి



మరింత చేరువ కావాలని వారు కోరారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిదిలోని కొత్తపల్లిలో బిగ్‌టీవి రెనా హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని కోటి వారికి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి అట్రాసిటీ కార్పోరేషన్ చైర్మన్ తిప్పారపు సంపత్, గ్రామ మాజీ సర్పంచులు నేరేళ్ల మహేందర్ గౌడ్, పొలంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, పొనగంటి మల్లయ్య, సమ్మెట సంపత్, లంకెదాసరి లావణ్య, పుష్పలత, పుల్ల రాధ, అరవింద్, తరుణ్, వెంకటేష్‌లతో పాటు రెనా హాస్పిటల్ వైద్యులు డాక్టర్ హీనా, డాక్టర్ ముజీబ్, జిఎం పవన్‌ప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ రామకృష్ణ, గజ్జెల స్వామి, ఫార్మసీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు. శిబిరాన్ని ఏర్పాటు చేసిన మాజీ సర్పంచులను ఒడితల ప్రణవ్ అభినందించారు.

## జూకంటి అయిలిమల్లయ్య ఆశయాలను సాధిద్దాం

*ఆలేరు నవంబర్ 24 ప్రభాతవార్త*

సిపిఎం మాజి కార్యదర్శి జూకంటి ఐలి మల్లయ్య ఆశయ ాలను సాధించాలని అని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. ఆదివారం ఆలేరు మండలం టంగుటూరు గ్రామం లో గ్రామ నికి కామ్రేడ్ జుకంటి ఐలి మల్లయ్య స్థూపాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భ ంగా అయన మాట ్లాడుతూ. టంగుటూరు గ్రామం పోరాటాలకు పుట్టినిల్లు అని ఎందరో వీరులనుగన్న పోరాటాల గడ్డ టంగుటూరు అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పి కొట్టి ఎర్రజెండా నాయకత్వం లోకి రావాలని తెలిపారు. ముందుగా సిపిఎం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు జెండాను ఆవిష్కరించారు. నల్లమాస తులసయ్య, రావణ్, గ్రామ కార్యదర్శి మడిపెల్లి ఉప్పలయ్య, నాయకులు ఎలగందుల రాములు, ఘనగాని మల్లేష్, గ్యార అశోక్ మాదని నవీన్, నల్లమాసా ఉదయ్, గారి కుమారులు జూకంటి సిద్దులు, జూకంటి అంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## సోమప్పకు పాదయాత్ర భక్తులకు అన్నదానం

*నేరేడుచర్ల, నవంబర్ 24(ప్రభాతవార్త)*

నేరేడుచర్ల మండలంలోని అతి పూరాతణమైన సోమప్ప సోమేశ్వర ఆలయానికి మిర్యాలగూడలోని వినాయక గుడి నుండి పాదయాత్ర చేస్తూ ఆలయానికి చేరిన భక్తులకు ఆలయ కమిటీ ఆద్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని సోమేశ్వరునికి ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ, రచ్చ బాల నర్సయ్య, రచ్చ సత్యనారాయణ, రచ్చ మధు, రావిరాల శంకర్, రవిరాల లింగయ్య, లోడంగి లక్ష్మయ్య, పగిడిమర్రి సోములు, మాలోతు బాలమణి, సైదులు, గోపాలకృష్ణ, అ ఖిల్‌పాల్గొన్నారు.




## రైతు మహాధర్నాకు తరలిరావాలి

*కేసముద్రం, నవంబర్ 24, ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 25న జరగనున న రైతు మహాధర్నాకు జిల్లా వ్యాప్తంగా పెద్దెత్తున తరలిరావాలని బిఆర్ఎస్ సోషల్‌మీడియా మండల అధ్యక్షుడు వాంకుడోతు తరుణ్‌నాయక్ కోరారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వస్తున్నారన్నారు. లగచర్ల ఘటనలో లంబాడీలపై పెట్టిన కేసులను ఎత్తివేసి జైలు నుండి తక్షణమే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేసారు. లంబాడీల భూములను గుంజుకునే ప్రయతా న్ని ఎదిరించిన వారిని నిర్బంధాలకు గురి చేయడం దారుణమన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి సాయం

*కేసముద్రం, నవంబర్ 24, ప్రభాతవార్త*



మండలంలోని విలేజి కేసముద్రంకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఎస్‌కు మహమూద్ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను టిపిసిసి ఓబిసి రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మేకల్ల వీరన్నయాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి కి ్వంటా బియ్యంతో పాటు రూ. 8వేలు ఆర్థికసాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కత్తెరశాల శ్రీనివాస్, చిట్ల రవి, మాసాడి శ్రీనివాస్, చిట్ల సంపత్, బైరు వెంకన్న, బోళ్ల కట్టయ్య, ధర్మారెడ్డి, యాకుబ్‌రెడ్డి, అశోక్, లక్ష్మణ్, సత్యం, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయబావిలో పడి మృతి

*గూడూరు, నవంబర్ 24, ప్రభాతవార్త*

ప్రమాదవశాత్తు వ్యవసాయబావిలో పడి ఒకరు మృతి చెందిన విశాద సంఘటన మండలంలోని అప్పరా జుపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి జరిగింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గద్ద నరేష్ (34) అనే రైతు ఆదివారం ఉదయం తన వ్యవసాయబావి వద్దకు వెళ్లగా రాత్రి వరకు తిరిగి రాలేదు. దీంతో అనుమానించిన కుటుంబ సభ్యులు రాత్రి 8 గంటల సమయంలో వ్యవసాయబావి వద్దకు వెళ్లి చూడగా అతని చెప్పులు, సెల్‌ఫోన్ అక్కడే కనిపించాయని, కొంతమంది బావిలోకి దిగి చూడగా నరేష్ మృతదేహం లభ్యమైందని గ్రామస్తులు తెలిపారు. అయితే ఈ ప్రమాదం ఎలా జరిగిందన్నదానిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరి పై కేసు నమోదు

*కాటారం, నవంబర్ 24,జయశంకర్*

భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరి పై కేసు నమోదు అయినట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు. అదేవిధంగా వాహనాలను తనిఖీ చేసీ వాహన పత్రాలను క్షున్నంగా పరిశీలించి, అనుమానితులను ప్రశ్నించి వదిలేశారు. వారి వెంట స్థానిక పోలీసు సిబ్బంది ఉన్నారు.

# గ్రేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ పరీక్షా శిబిరం

## ఆడ బిడ్డల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి సీతక్క




**ఏటూర్‌నాగారం, ప్రభాతవార్త:** ఆడ బిడ్డల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన భవన్‌లో ఆదివారం నిర్వహించిన మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ మరియు గ్రేష్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాదు వారి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరిక్షా శిబిరాన్ని మంత్రి సీతక్క మరియు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, గ్రేష్ కాన్సర్ ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి ఉచిత క్యాన్సర్ పరీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, మరియు ఆయాల ఆరోగ్య సంరక్షణే ముఖ్య ఉద్దేశంతో మహిళా అభివృద్ధి మరియు స్త్రీ శిశు, సంక్షేమ శాఖ మరియు గ్రేష్ క్యాన్సర్ ఫౌండేషన్ ద్వారా ముందస్తు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షా శిబిరాన్ని రాష్ట్రంలో ముందుగా ములుగు జిల్లాలోనే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఆరోగ్యంగా ఉంటేనే ఎదిగే పిల్లలు సైతం పోషకాహార లోపం లేకుండా సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ఆయన అన్నారు. భవిష్యత్‌లో ఈ కార్యక్రమాన్ని దశల వారిగా మహిళా సంఘాల సభ్యులు, ఆశా వర్కర్లకు గ్రామ స్థాయిలో తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. అనంతరం భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ మంత్రి సీతక్క రాష్ట్రంలోనే మొదటి సారిగాములుగు జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఒక డాక్టర్‌గా నాకు ఈ సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉందని, మహిళలు కుటుంబ బాధ్యతలు, ఇతర పనుల్లో హడావిడిగా ఉంటూ ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా ఉండటం వల్ల సాధారణ ఇన్‌ఫెక్షన్‌లు కాస్త నిర్లక్ష్యం కారణంగా ప్రమాదరకమైన క్యాన్సర్‌లుగా మారే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి మహిళా తప్పకుండా ఈ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలోని ( ప తి అంగన్‌వాడీ టీచర్, ఆయాలకు ఈ పరీక్షలు ఉచితంగా చేయాలని ఇంత గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహిళలు పరీక్షలు చేయించుకోవడానికి ఎలాంటి సందేహాలు వద్దని, సమస్యను ముందుగానే గుర్తిస్తే మంచి చికిత్స తీసుకొని ప్రాణాపాయ స్థితి నుండి బయటపడవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి శిరీష, జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబి సలీం, ఏటూర్‌నాగారం సిడిపివో ప్రేమలత, తాడ్వాయి సీడిపివో మల్లేశ్వరి, గ్రేష్ సంస్థ ప్రతినిధులు, డక్టార్లు, మెడికల్ టెక్నిషియన్‌లు, సూపర్‌వైజర్లు, సకీ సిబ్బంది, అంగన్ టీచర్లు ,ఆయాలు పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ

# ధాన్యం కొనుగోలు చేయాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్**

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా వ్యవసాయ అధికారి అనురాధతో కలిసి గీసుగొండ మండలకేంద్రంలో పాకనాటి సురేష్ వ్యవసాయ క్షేత్రంలో కంబైన్డ్ హార్వెస్టర్ తో కోస్తున్న వరి పంటను పరిశీలించడం జరిగింది. హార్వెస్టర్ ద్వారానే రైతులు వరికోతలు చేస్తున్నందున హార్వెస్టర్ బ్లోయర్ స్పీడ్ 1820 ఆశిలీ ఉండే విధంగా వాటి యజమానులు చూసుకుంటే తాలు, చెత్త పోయి కొనుగోలు కేంద్రాల వద్దకు నాణ్యమైన వడ్లు వస్తాయని తద్వార రైతులకు మంచి ధర ( రూ 2830) వస్తుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ఒకేసారి రాకుండా ఒక క్రమ పద్ధతి పాటిచాలని, శిశిది నిర్వాహకులు ప్యాడీ క్లీనర్లతో శుభ్రపరిచిన ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించే విధంగా రైతులు, తి.ని.వీ.,లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అనంతరం శితిదిళీ, గీసుగొండ వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాట్లను పరిశీలించారు. పత్తి తీస్తున్న రైతులతో మాట్లాడారు. తేమశాతం 812 ఉన్న ప్రత్తిని లూజ్ గా మార్కెట్ కు తరలించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. అనంతరం ప్రక్కనే ఉన్న బంతి, మునగ తోటలను కూడా పరిశీలించారు. రైతులు కూరగాయల తోటలు పండిస్తే తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం పొందవచ్చు అన్నారు. దగ్గరలో నే వరంగల్ నగరం ఉన్నందున డిమాండ్ ను బట్టి కూరగాయల సాగు చేపట్టాలన్నారు. రైతులు ఎప్పుడూ ఒకే రకమైన పంటలు పండించడం కాకుండా విభిన్న పంటల సాగు చేస్తే నేల సారం బాగుపడటమే కాకుండా మంచి లాభాలు కూడా పొంద వచ్చున్నారు. జిల్లా కలెక్టర్ వెంట, స్థానిక వ్యవసాయ అధికారి శి. హరి ప్రసాద్ బాబు , వ్యవసాయ విస్తరణ అధికారి లీ.కావ్య, కో ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ రీ. ప్రదీప్, గీసుగొండ నీ.శి.వీ సభ్యులు రైతులు ఉన్నారు.





# సమగ్ర సర్వే డెటా ఎంట్రీ కీలకం

## రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క




**మహబూబాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త:** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుందని సర్వే డెటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వొద్దని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఆదివారం జార్ఖండ్ రాజధాని రాంచి నుండి జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే డెటా ఎంట్రీపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందన్నారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్‌లాక్, అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలు తలెత్తితే వారి ఫోన్ చేసి సర్వే వివరాలను నమోదు చేసుకోవాలని అందుబాటులో ఉండాలని కోరాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్ధీకరించుకోవాలని తెలిపారు. అదేవిధంగా కొన్ని వసతి గృహాల్లో ఫుడ్ పాయిజనింగ్ కేసులు నమోదు అవుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుండి కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడలు కూడా అవసరం

**కేసముద్రం, నవంబర్ 24, ప్రభాతవార్త**

విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా అవసరమని మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు అన్నారు. మండలంలోని కల్వల జడ్పీ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీల ముగింపు సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు శారీరకంగా ధృఢంగా, ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే శక్తివంతంగా పని చేసే అవకాశం ఉంటుందని తద్వారా అభివృద్ధి పథంలోకి దూసుకుపోతారని అన్నారు.

విద్యార్థి దశ నుండే శారీరక శ్రమను అలవరచుకోవాలని, అందు కొరకు ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో ప్రావిణ్యత సాధించాలని కోరారు. కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి క్రీడలను మారుమూల ప్రాంతంలోని కలవల గ్రామంలో నిర్వహించడం హర్షణీయమన్నారు.

క్రీడలు విజయవంతంగా పూర్తి చేయడానికి సహకరించిన గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన జట్లకు బహుమతి ప్రధానం చేసారు. బాలుర విభాగంలో ఖమ్మం జిల్లా ప్రథమ స్థానంలో నిలవగా వరంగల్ జిల్లా ద్వితీయ, నల్గొండ జిల్లా తృతీయ స్థానాలో నిలిచాయి. అదేవిధంగా బాలికల విభాగంలో ఖమ్మం జిల్లా ప్రథమ స్థానం, నల్గొండ, వరంగల్ జిల్లాలు ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. బహుమతుల ప్రధాన ప్రక్రియ అనంతరం ఘాట్కా క్రీడలను డిఎస్పీ తిరుపతిరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంబటి మహేందర్‌రెడ్డి, ఓలం రమేష్, డివైఎస్ఓ జ్యోతి, ఎస్‌జిఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, గాట్కా రాష్ట్ర కార్యదర్శి విశాల్‌సింగ్, ఎస్ఐ మురళిధర్, హెచ్ఎం కళ్లెం వీరారెడ్డి, గంట పుష్పలత, పివి రమణ, కొమ్ము రాజేందర్, రాముల మురళి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తవుతున్న వేళ.. రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి

ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 1 నుంచి 9 వ తేదీ వరకు రాష్ట్రమంతా పండుగ వాతావరణం వెల్లివిరిసేలా ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహించాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో విజయోత్సవాల నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. తొలి ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలతో పాటు భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల ప్రణాళికను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రజా పాలన - విజయోత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై మంత్రులు, ఉన్నతాధికారులతో శనివారం సాయంత్రం సీఎం రేవంత్ సెక్రటేరియట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నెల 30న మహబూబ్నగర్‌లో రైతులకు అవగాహన కల్పించే రీతిలో రైతు సదస్సుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులకు సూచించారు. డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ జరపాలన్నారు. ఆ వేదికగా గ్రూప్ 4 తో పాటు వివిధ రిక్రూట్‌మెంట్ల ద్వారా ఎంపికైన 9 వేల మందికి నియామక పత్రాలు అందించాలని సూచించారు. డిసెంబర్ 1 నుంచి శాఖల వారీగా నిర్దేశించిన మేరకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఈ వారం రోజుల్లో జరిగేలా ప్రణాళికను రూపొందించాలన్నారు. తొలి ఏడాదిలో చేపట్టిన కార్యక్రమాల ప్రగతి నివేదికతో పాటు భవిష్యత్తు ప్రణాళికను ప్రజల ముందు ఆవిష్కరించాలన్నారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో రాష్ట్రమంతటా పండుగ వాతావరణం వెల్లివిరిసేలా ఉత్సవాలు నిర్వహించాలని సూచించారు. ఈ మూడు రోజుల పాటు హైదరాబాద్‌లో సచివాలయ పరిసరాలు, ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్ ప్రాంతమంతా తెలంగాణ వైభవం వెల్లివిరిసేలా ఉత్సవాలు నిర్వహించాలన్నారు. పరిసరాల్లో ఎగ్జిబిషన్ లాంటి వాతావరణం ఉండేలా వివిధ స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. మూడు రోజుల పాటు తెలంగాణ సంస్కృతి, కళారూపాలు ఉట్టి పడే కార్యక్రమాలతో పాటు మ్యూజికల్ షోలు, ఎయిర్ షో, కన్నుల పండువలా ఉండే డ్రోన్ షోలను నిర్వహించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర మంతటా అన్ని పాఠశాలలు, హాస్టళ్లు, కాలేజీల్లోనూ ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు నిర్వహించాలన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉత్సవ వాతావరణం ఉట్టిపడాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. డిసెంబర్ 9న సచివాలయ ముఖద్వారం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని.. ఈ వేడుకలకు తెలంగాణ ఉద్యమకారులు, మేధావులు, విద్యావంతులను, వివిధ రంగాల్లో ప్రతిభ సాధించిన వారందరినీ ఆహ్వానించాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి 1000 మంది చొప్పున మహిళా శక్తి ప్రతినిధులను ఆహ్వానించి.. లక్ష మంది తెలంగాణ తల్లుల సమక్షంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు హైదరాబాద్ నగరంలో జరిగే ఉత్సవాల సందర్భంగా నగరంలో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా పోలీసులు తగిన చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ ఆదేశించారు.